విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శనివారం 05 అక్టోబరు 2024 8 పేజీలు

బుడమేరు ఆక్రమణలు తొలగించాలి

- బుడుమేర ముప్పును జాతీయ విపత్తుగా భావించాలి
- పూర్తిస్థాయి ఎన్యుమరేషన్ చేయాలని కోరుతూ సీపీఐ నిరసన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బుడమేరు ఆక్రమణలను తొలగించి, పటిష్టపరచాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. సీపీఐ 58వ డివిజన్ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ సింగ్‌నగర్ కృష్ణాహోటల్ సెంటర్‌లోని వాచ్మెన్ భవన్ వద్ద వరద బాధితులతో కలిసి నిరసన చేట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వచ్చిన బుడమేర ముంపును విపత్తుగా భావించి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రానికి అధిక నిధులు కేటాయించాలని, ఇప్పటివరకు చేసిన ఎన్యుమరేషన్‌లో ముంపునకు గురైన కొంత మంది పేర్లు నమోదు కాలేదని వారి పేర్లు కూడా నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు మాట్లాడుతూ అక్టోబర్ 5వ తేదీ నాటికి అందరికీ ఆర్థిక సహకారాన్ని అందిస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చాలామంది బ్యాంకు ఖాతాలో డబ్బులు పడలేదని ఇంకా ఎన్యుమరేషన్‌లో కొంత మంది పేర్లు నమోదు కాలేదని అన్నారు. వారి పేర్లు నమోదు చేసేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యదర్శి వర్గ సభ్యులు కె.వి. భాస్కరరావు మాట్లాడుతూ సింగ్ నగర్, పాయకాపురం, కండ్రిక ప్రాంతాలలో ఇంకా చాలా మంది పేర్లు నమోదు కాలేదని పేర్లు నమోదు చేసుకున్న వారిలో కూడా క్రింది నివాసం ఉంటున్న వారికి మొదటి అంతస్తులో ఉన్నట్లుగా నమోదు చేయటం వలన 25 వేలకు బదులు కొంత మందికి పదివేల రూపాయలే వేశారని, అలాగే ఆధార్ లింకు కాని వారికి బ్యాంకు ఎకౌంట్లకు డబ్బులు పడకపోవడంతో మిగతా 2 లో

ఇంద్రకీలాద్రిపై దసరా శోభ

- అమ్మవారిని దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తులు
- క్యూలైన్‌లో బారులు తీరిన భక్త జనం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇంద్రకీలాద్రి పై దసరా ఉత్సవాలు కన్నులపండువగా జరుగుతోంది. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శ్రీగాయత్రిదేవి అలంకారంలో దుర్గమ్మని భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. వినాయ గుడి వద్ద ఉన్న క్యూలైన్‌లు భక్త జనం బారులు మిగతా 2 లో

నేటి అలంకారం శ్రీఅన్నపూర్ణాదేవి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శరన్నవరాత్రి మహోత్సవాల్లో శ్రీకనకదుర్గమ్మవారు శనివారం శ్రీఅన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తారు. శ్రీఅన్నపూర్ణా దేవి అన్నమును ప్రసాదించే మాతృమూర్తి, అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్నం సర్వజీవనాధారం, అన్నం లేనిదే జీవులకు మనుగడలేదు. శ్రీఅన్నపూర్ణాదేవి ఎడమ చేతిలో ఉన్న బంగారు పాత్రలో ఉన్న అమృతాన్నము, వజ్రాలు పొదిగిన గరిటెతో సాక్షాత్తుగా ఈశ్వరునికే భిక్షను అందించే అంశము అద్భుతము, ఆమె దర్శనము సర్వ పుణ్యప్రదాయకము. లోకంలో జీవుల ఆకలిని తీర్చటం కన్నా మిన్న ఏది లేదు. నిత్యాన్నదానేశ్వరి అలంకారంలో శ్రీదుర్గమ్మని దర్శించి తరించడం వలస అన్నాదులకు లోపంలేకుండా, ఇతరులకు అన్నదానం చేసే సౌభాగ్యాన్ని భక్తాదులు పొందగలుగుతారు.

అంబటి, మోదుగుల
ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే జగన్‌రెడ్డి ఇక రాజకీయాల్లోకి రాకుండా చేయాలనే ఉద్దేశ్యంతోనే దాడులు మొదలెట్టారని మాజీ ప్రభుత్వ సలహాదారులు, పార్టీ జనరల్ సెక్రటరీ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో కనుసైగ చేసి ఉంటే చంద్రబాబు ఉండేవాడా? అని ప్రశ్నించారు. మూడు నెలల పాలనలో ఆటవిక హింస చేశారన్నారు. స్థానిక మార్కెట్ సెంటర్‌లో ఉన్న శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో గుంటూరు జిల్లా అధ్యక్షులుగా మాజీమంత్రి అంబటి రాంబాబు, గుంటూరు, పల్నాడు జిల్లాల పరిశీలకులుగా మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం శుక్రవారం సాయంత్రం జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన సజ్జల మాట్లాడుతూ దేశ చరిత్రలో హిమాలయాల ఎత్తుకు ఎదిగిన వైఎస్సార్‌సీపీ పూర్తిగా కింది స్థాయికి పడిపోవడం అనేది ఒకింత అనుమానానికి దారితీస్తోందని ఆరోపించారు. అయినప్పటికీ వైఎస్సార్‌సీపీ అన్నా.. జగన్‌మోహన్‌రెడ్డి అన్నా కార్యకర్తల్లో మిగతా 2 లో

హామీల అమలుకు
చర్యలు చేపట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల రెండో తేదీన మచిలీపట్నంలో పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. అధికారులతో చర్చించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. స్థానిక ఆంధ్ర జాతీయ కళాశాలను ప్రభుత్వం టేకాఫ్ చేస్తుందని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలుకు కళాశాల పరిస్థితులపై కలెక్టర్ ఆరా తీశారు. ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్ పరిధిలో జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఓరియంటల్ హైస్కూల్, బీఈడీ, ఐటీఐ, వ్యవసాయ, పాలటెక్నిక్ విద్యా సంస్థలు నడుస్తున్నాయని, గతంలోనే రాష్ట్ర దేవాదాయ శాఖ పరిపాలన పర్యవేక్షణలోనికి తీసుకువచ్చారని, ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కళాశాల కరస్పాండెంట్ కుటుంబరావు, ప్రిన్సిపల్ మురళీమోహన్ కలెక్టర్‌కు వివరించగా బైలాస్‌తో సహా సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. మచిలీపట్నంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, మచిలీపట్నంలో ప్రధానంగా డ్రైనేజి సమస్య, స్టార్మ్‌వాటర్ డ్రైనేజ్ సిస్టం ఏర్పాటుకు ఇప్పటివరకు చేపట్టిన పనులు, నిదుల కేటాయింపు తదితర అంశాలపై కలెక్టర్ మున్సిపల్ పబ్లిక్ హెల్త్ అధికారులతో ఆరా తీశారు. పోర్టు పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. డీఆర్వో కె. చంద్రశేఖర్, సిసిఓ గణేష్ కృష్ణ, కమిషనర్ బాపిరాజు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వెంకట్రావు, పోర్టు ఈఈ కెవికె. పుల్లారావు, పబ్లిక్ హెల్త్ అధికారి రాంప్రసాద్, హ్యాండ్లూమ్స్ అధికారి కె.సూరిబాబు, తహశీల్దార్ మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన
ప్యాచ్ వర్క్‌లు చేపట్టాలి

మెరుగైన పారిశుధ్యానికి కృషి
జీఎంసీ సమీక్షలో పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని రోడ్లకు యుద్ధ ప్రాతిపదికన ప్యాచ్ వర్క్‌లు చేపట్టాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. నగరంలో మెరుగైన పారిశుధ్యం కోసం రెండు వారాల టైం లైన్‌తో కృషి చేయాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు కేఎస్ లక్ష్మణరావు, ఏసురత్నం, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, నసీర్ అహ్మద్‌లతో కలిసి గుంటూరు నగరంలో చేపట్టాల్సిన అభివృద్ధి, పారిశుధ్య పనులు, ప్రాజెక్టులు, సమస్యల పరిష్కారంపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత నగర కమిషనర్ గుంటూరు నగర విస్తీర్ణం, జనాభా, ఇళ్లు, రోడ్లు, డ్రైన్లు, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ చర్యలు, ఆదాయ, వ్యయాలు, ఆయా విభాగాల సిబ్బంది, అధికారుల వారీగా ప్రస్తుత పరిస్థితిపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ నగర ప్రజలు ప్రధానంగా రోడ్ల మీద గోతుల వలన తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని, నగరంలోని రోడ్ల మరమత్తులను నగరపాలక సంస్థే పూర్తి స్థాయిలో చేపట్టాలన్నారు. ఇక నుంచి నూతనంగా రోడ్ల ఏర్పాట్లు చేసే అంశంపై ప్రత్యేకంగా క్వాలిటీ, నిర్దేశిత సమయంలోగా ఏమైనా సమస్య వచ్చినా సదరు కాంట్రాక్టరే చేపట్టేలా గైడ్ లైన్స్ సిద్ధం చేయాలన్నారు. గార్బేజ్ మిగతా 2 లో

సాహితీ సమరయోధుడు మా.గోఖలే

విశాలాంధ్ర-తెనాలి : భూస్వామ్య పెట్టుబడిదారుల దోపిడీకి గురవుతున్న కష్టజీవుల విముక్తిని కాంకిస్తూ కలంపట్టిన సాహితీ సమరయోధుడు మా గోఖలే (మాధవపెద్ది గోపాల కృష్ణ గోఖలే) అని టివి నాటక నటుడు, దర్శకుడు లక్ష్మారెడ్డి చెప్పారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ సమావేశ హాలులో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి తెనాలి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన మా.గోఖలే వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. సభకు ఉపాధ్యాయ నాయకులు కనపర్తి బెన్‌హర్ అధ్యక్షత వహించారు. లక్ష్మారెడ్డి తన ప్రసంగంలో గాంధీజీ పిలుపుతో సత్యాగ్రహంలో పాల్గొన్న సమరయోధుడు అన్నారు. తెనాలి దగ్గర పెద్దపూడిలో జరిగిన అరసం సాహితీ పాఠశాలలో శిక్షణ పొందారని, ఆనాడు ఫోటోగ్రాఫర్‌గా కూడా పనిచేశారని చెప్పారు. ఆంధ్రపత్రిక, ప్రజాశక్తి, జ్యోతి, చందమామ పత్రికల్లో చిత్రాలు గీశారన్నారు. పాతాళభైరవి, మాయాబజార్ లాంటి 50 చిత్రాలకుపైగా ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేశారన్నారు. ఆనాడు కృష్ణాజిల్లా కాటూరు యలమర్రు గ్రామాల్లో కమ్యూనిస్టులపై, స్త్రీలపై హింసా యదార్ధ దృశ్యాలను రేఖా చిత్రంగా గీసి పత్రికల్లో వేయించి ప్రజల్లో ఆలోచన రేకెత్తింపజేశారన్నారు. వారు వామపక్షవాదులుగా మార్పు చెందారు. మా.గోఖలే కమ్యూనిస్టు పత్రికల్లో అక్షర రూపకల్పన చేశారన్నారు. మా.గోఖలే మార్క్సిజాన్ని మార్గంగా ఎంచుకుని ప్రగతిశీల దృక్పథంతో రచనలు చేశారన్నారు. అధ్యక్షత వహించిన బెన్‌హర్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అపూర్వ రీతిలో మిగతా 2 లో

విశాలాంధ్ర

మొదటి పేజీ తరువాయి

అంబటి, మోదుగుల ప్రమాణస్వీకారం

అభిమానం తగ్గలేదన్నారు. కూటమి ప్రభుత్వం పూర్తిగా మోసంతోనే అధికారం లోకి రాగలిగిందన్నారు. విజయవాడ వరదకు చంద్రబాబే కారణమని విమ ర్శించారు. రాబోయే ఎన్నికల్లో గుంటూరు జిల్లాలోని 7 నియోజకవర్గాలు పెద్ద మెజారిటీతో గెలవాలన్నారు. అనంతరం మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఇది పదవీ ప్రమాణ స్వీకార సభ కంటే కార్యకర్తల కేరింగ్ సభలా కనపడుతుందన్నారు. శక్తి ఉన్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని, దళితులు, బలహీన వర్గాలు, మైనార్టీలు మీసం మెలేసే పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. మీరు రాసుకున్నది రెడ్ బుక్ అని, కానీ మేము రాయబోయేది బ్లడ్ బుక్ అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులుగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన అంబటి రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని ఆరోపించారు. ఇచ్చిన హామీలను పక్కన పెట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. పార్టీ బలోపేతానికి, పటిష్టతకు పని చేసిన కార్యకర్తల కోసం గ్రీన్ బుక్ పెడు తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని ఓడించడం.. చంద్రబాబును గద్దె దించటమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. తొలుత దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా అధ్యక్షులు మండపాటి శేషగిరిరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, మర్రి రాజశేఖర్, మురుగుడు హనుమంతరావు, మేయర్ కావటి మనోహర్ నాయుడు, మాజీమంత్రులు విడదల రజిని, మేరుగ నాగార్జున, ఇన్‌ఛార్జులు షేక్.నూరి ఫాతిమా, బలసాని కిరణ్‌కుమార్, అన్నాబత్తుని శివకుమార్, అంబటి మురళీ, దొంతిరెడ్డి వేమారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ నిమ్మల రాజనారాయణ, వైఎస్సార్‌సీపీ నగర జనరల్ సెక్రటరీ మండా ఆంజనేయ ప్రసాద్, బత్తుల దేవానంద్, గౌతమ్‌రెడ్డి, పార్టీ నాయకులు అంగడి శ్రీను, మామిడి రాము, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై దసరా శోభ

తీరారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్రం నలు మూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు తరలి వస్తున్నారు. భక్తులు అమ్మవారి దర్శనానికి విశేషంగా తరలివచ్చారు. దర్శనం కోసం ఏర్పాటు చేసిన ఐదు క్యూలైన్లు రెండు క్యూలైన్లు సామాన్య భక్తుల కోసం, ఉచిత దర్శనం కోసం, వంద రూపాయల టిక్కెట్ల ద్వారా ఒక వరస, రూ.300 టిక్కెట్లతో దర్శించుకునే వారి కోసం ఒక వరస, మూడోవది రూ.500 క్యూలైన్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈనెల 9వతేదీన మూలా నక్షత్రం రోజున మధ్యాహ్నం 2గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఉత్సవాలు ముగిసేంతవరకు దుర్గాఘాట్ వద్ద కృష్ణమ్మకు నవ హారతులు కార్యక్రమం జరుగుతోంది. అమ్మవారి ఆలయం లోని 6వ అంతస్తులో మూలవిరాట్టు మాదిరిగానే ఉత్సవమూర్తిని కూడా అలంకరించి కుంకుమ పూజలు నిర్వహిం చారు. లలితా సహస్రనామ సహితంగా కుంకుమ పూజల్లో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సుమారు రెండు కిలోమీటర్ల దూరం కాలినడక క్యూలైన్‌లో వచ్చే భక్తులకు ఎక్కడిక్కడ తాగునీరు, పాలు అందిస్తున్నారు. సాధారణ భక్తులకు దర్శనాలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు వీఐపీ, వీవీఐపీ దర్శనాలు, వృద్ధులు, దివ్యాంగులు దర్శనాలకు ప్రత్యేక సమయాలను కేటాయించి, వారి కోసం వాహనాలు ఏర్పాటుతో పాటు వీల్‌చైర్ ద్వారా యువ వాలంటీర్లు వారితో దర్శనం చేయిస్తున్నారు.

బుడమేరు ఆక్రమణాలు తొలగించాలి

వారు ఎవరిని సంప్రదించాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ ఇబ్బందులు తొలగించేందుకు అధికారులు, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా జోక్యం చూసుకొని ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు బత్తుల శివకుమార్, 58వ డివిజన్ పార్టీ కార్యదర్శి నత్తా లక్ష్మీనారాయణ, స్థానిక పార్టీ నాయకులు ఎస్‌కే బాషా, కంది ఆదినారాయణ, ఎం.గురునాథం, బ్రహ్మాజీ, పగిడిపల్లి నాగరాజు, వినయ్, కన్నమ్మ, నాగూర్ బి, రాజ్యలక్ష్మి, ఈ.పెద్దలక్ష్మయ్య, బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సాహితీ సమరయోధుడు మా.గోఖలే

దళిత జీవన చిత్రణ చేశారన్నారు. ఆయన కథలు దళిత వాదాలు "సామాన్య మానవులలోని అసామాన్యమైన సంస్కారాన్ని వ్యవస్థలో పాత కొత్తల మధ్య జరిగే సంఘర్షణలను సమాజంలో రావలసిన మార్పులను చిత్రించిన కథలు గోఖలేవి అన్నారు. తెలుగు సాహిత్యానికి చిత్రకళకు ప్రజా సాంస్కృతికోద్య మానికి విలువైన సేవలందించిన మా.గోఖలే అక్టోబర్ 4వ తేదీన మనకు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని అందించి అమరులైనారని, వారి ఆశయ సిద్ధికి నేటి యువతరం రచనలు, చిత్రాలు గీయడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో బొల్లిముంత కృష్ణ, బెల్లంకొండ వెంకట్, విజయరామరాజు, నాగేశ్వరరావు, కళాకారులు, సాహితీపరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించి అండగా నిలుస్తా : లోకేష్

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రవ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలు పరిష్కరించి, వారికి అన్ని విధాల అండగా నిలుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్ 40వ రోజు ప్రజాదర్బార్‌కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. మంత్రిని స్వయంగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. ప్రతిఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. ఆయా సమస్యలు త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. పదో తరగతి వరకు చదువుకున్న తమ కుమారుడికి ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని తాడేపల్లికి చెందిన సీహెచ్ ఆరోగ్యరావు విజ్ఞప్తి చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తాము కుమారుడి సంపాదనపైనే ఆధారపడి జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కూలి పనులకు వెళ్తున్న తమ కుమారుడికి ఉద్యోగం కల్పించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

రోటరీ ఆధ్వర్యంలో మోటివేషన్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-పొన్నూరు : విద్యార్థులు ఇష్టంగా చదివితే ఎంత పెద్ద టార్గెట్ అయినా తేలికగా పూర్తి చేయగలరని ఇంపాక్ట్ మోటివేషన్ స్పీకర్ కొల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. రోటరీ క్లబ్ పొన్నూరు ఆధ్వర్యంలో బేసిక్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా పాజిటివ్ ఇంపాక్ట్ ఆన్ మోటివేషన్ కార్యక్రమం స్థానిక జిల్లా నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9, 10 విద్యార్థులకు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాజిటివ్ ఇంపాక్ట్ ఆన్ మోటివేషన్ ట్రైనర్స్ అయిన కొల్లా శ్రీనివాసరావు, బి సాంబయ్య, జె.వరబాబులు విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్షులు డాక్టర్ రవి రాకేష్ దేవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యను కష్టంగా కన్నా ఇష్టంగా చదివితే అర్థం చేసుకోవచ్చని అన్నారు. రోటరీ క్లబ్ పొన్నూరు కార్యదర్శి ఎన్.బాలకృష్ణ, సీనియర్ సభ్యులు పాములపాటి రవీంద్రనాథ్, ఎన్.మేఘనాథ్, కె.రామకృష్ణ, శివరామకృష్ణ, జీఎంఎస్ గుప్తా, శ్రీనివాస్, బి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐ కోటేశ్వరరావు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-రొంపిచర్ల: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నూతన ఆర్ఐ గా పి.కోటేశ్వరరావు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించినారు. ఆయన ఈపూరు మండలం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చి ఆర్ఐ గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఆర్ఐ గా పనిచేస్తున్న సుబ్బారావు డిప్యూటీ తహశీల్దార్ గా పదోన్నతి పొంది తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్నారు.

పెదకూరపాడులో ఒక రైలు ఆపుతాం

దక్షిణ మధ్య రైల్వే జీఎం హామీ

విశాలాంధ్ర-పెదకూరపాడు: పెదకూరపాడు రైల్వే స్టేషన్లో రేపల్లె ఫాస్ట్ పాసింజర్, పల్నాడు ఎక్స్ ప్రెస్ రైళ్లలో ఒకదానికి హాల్ట్ కలిపిస్తామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్, అరుణ్ కుమార్ జైన్ హామీ ఇచ్చారు. గురు వారం విజయవాడలో జరిగిన ప్రాంతీయ రైల్వే అధికాలు, ఎంపీల సమా వేశం సందర్భంగా నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ద్వారా జి.ఎం. జైన్‌కు వినతి పత్రాన్ని అందజేయగా రెండింటిలో ఒక దానికి హాల్ట్ ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.శరచ్చంద్ర జ్యోతిశ్రీ, జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి దర్శి శేషారావు, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు నిమ్మరాజు చలపతిరావు, పెద్దకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు, తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యదర్శి అరిమళ్ళ రమేష్, బెల్లంకొండ రామగోపాలరావు, గళ్ళా బాబు, షేక్ ముంతాజ్, వడ్లమూడి అప్పారావు, పొట్టి సత్యనారాయణ, పెద్దకూరపాడు జర్నలిస్టులు దాసరి బెన్నీబాబు, భూపతి హనుమయ్య, గోగుల పాటి దాసు, షేక్ నజీర్, అనిల్, పూర్ణచంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమస్యపై వదలక కృషి చేస్తున్న ఎం.పి. శ్రీకృష్ణదేవరాయలుకు పెదకూరపాడు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

ఏపీ జీఈఏ జిల్లా అధ్యక్షుడిని బదనామ్ చేస్తే సహించం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఏపీజీఈఏ గుంటూరు జిల్లా అధ్యక్షుడిని బదనామ్ చేస్తే ఊరుకునేది లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఏ) మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు హేమలత, కార్యదర్శి సుమిత్రాదేవిలు హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఏపీ జీఈఏ మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులందరూ జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల సెప్టెంబర్ 13వ తేదీ నుంచి ఏపీ జీఈఏ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చాంద్‌బాషాపై ప్రత్యర్థులు చేస్తున్నటువంటి వాదనలు పూర్తిగా నిరాధారమైనవని, అవి నిరూపణ చేయుటకు ఎంక్వైరీ కమిటీ వేయాలని కలెక్ట ర్‌ను కోరారు. ఇక నుంచి గుంటూరు జిల్లా అధ్యక్షుడిని టార్గెట్ చేసి మాట్లా డటం.. మహిళా వేదింపు కేసులు పెడతామని బెదిరించడం..గుంటూరు జిల్లా ఖజానా కార్యాలయం నందు పని చేస్తున్న ఎస్‌టీఓ చేత మహిళా వేదింపులు చేస్తున్నారని ప్రత్యర్థులు సంఘంపై ఆరోపించడం చేసి చాంద్‌బాషాను గత నెల రోజులుగా వారి కుటుంబాన్ని మానసికంగా వేధిస్తున్నారని కలెక్టర్‌కు తెలి యజేశారు. స్పందించిన కలెక్టర్ తప్పనిసరిగా దీనిమీద విచారణ జరిపిస్తానని హామీ ఇచ్చారు. సంఘం ఉపాధ్యక్షురాలు మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి లలిత, అనిత, గుంటూరు జిల్లా నగరశాఖ కార్యదర్శి సాంబశివారెడ్డి, నగరశాఖ సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్యాచ్ వర్కులు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి) ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల ఏర్పాటుకు నాలుగు రోజుల్లో స్థలాల ఫైనలైజేషన్ చేయాలని, మరమత్తుల్లో ఉన్న ఈ-ఆటోలను వెంటనే మరమత్తు చేయించాలని ఆదేశించారు. గుంటూరు నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, అందుకు స్థాని కంగా ప్రజలను, కాలనీ కమిటీలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం నగరంలో కమర్షియల్ వ్యర్థాల సేకరణకు గతంలోని ఏజెన్సీలకు కాల పరిమితి ముగిసినందున నూతనంగా టెండర్స్ పిలవాలన్నారు. కమర్షియల్ ప్రాంతాల్లో ట్విన్ బిన్స్ ఏర్పాటుకు ఐటీసీ నుంచి సహకారం అందిస్తామని తెలిపారని, అందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వీధి కుక్కల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. గోరంట్ల కొండ మీద రిజర్వాయర్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, పనులు పూర్తికి కాంట్రాక్టర్‌కి టైం లైన్ విధించాలని, అలాగే నగరంలోని త్రాగునీటి సరఫరాపై త్వరలో సమగ్ర సమీక్ష చేస్తామని అన్నారు. సమావేశంలో జీఎంసీ అదనపు కమిషనర్ ఓబులేసు, ఎస్ఈ శ్యాం సుందర్, సిటీ ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ డి.శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్ శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వీణా అవార్డ్స్-2024 పరిషత్‌లో పోటీపడుతున్న నాటక-నాటికలు

విశాలాంధ్ర-తెనాలి : కళలకాణాచి-తెనాలి, వేదగంగోత్రి ఫౌండేషన్-విజయవాడ వారి సంయుక్త నిర్వహణలో అక్టోబర్ 7నుంచి 12వ తేదీ వరకు చతుర్థ జాతీయస్థాయి వీణా అవార్డ్స్-2024 కోసం సాంఘిక పద్యనాటక, సాంఘిక నాటిక, నాటక పోటీలలో అనేక సంస్థలు పోటీ పడుతు న్నట్లు సినీ మాటల రచయిత డాక్టర్ సాయిమాధవ్ బుర్రా శుక్రవారం తెలియజేశారు. సమకాలీన సాంఘిక పద్య నాటక పోటీలు, సాంఘిక నాటక పోటీలు, నాటిక పోటీలు ఇలా మూడు విభాగాలలో వీణా అవార్డ్స్ -2024 కోసం పోటీలు జరుగుతు న్నాయి. ప్రదర్శించబోయే నాటిక, నాటకాల వివ రాలను సాయిమాధవ్ ప్రకటించారు. ఈ ఏడాది శతజయంతి జరుపుతున్న రంగస్థల రారాజు వల్లూరు వెంకట్రామయ్య చౌదరి, రంగజీవి కన్నెగంటి నాసరయ్య, శతాధిక నాటక కర్త కొడాలి గోపాలరావు, అమరకవి బెల్లంకొండ రామదాసు ఇత్యాది వారిపై 7 వ తేదీ సదస్సులు జరిపి వీరి పేరుతో ప్రముఖ కళాకారులకు పురస్కారాలను అందజేస్తారు. 8వ తేదీన ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమై రాత్రి 9 గంటలకు సాంఘిక నాటికలు ప్రదర్శిస్తూ 12వ తేదీతో ముగిస్తాయని తెలిపారు. 9వ తేదీ బుధవారం గంగోత్రిపెదకాకాని వారి అష్టమవసువు, విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారి స్వేచ్ఛ, పూర్ణోదయ ఆర్ట్స్ చీరాల వారి నేనేం చేసుకుంటాను, రసఝరి పొన్నూరు వారి గురితప్పిన వేట ప్రదర్శిస్తారు. 10 వ తేదీ గురువారం కళాంజలి హైదరాబాద్ వారి యుద్ధం, యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ విజయవాడ వారి 27వ మైలురాయి, మిత్ర క్రియేషన్స్ హైదరాబాద్ వారి ఇది రహదారి కాదు, మద్దుకూరి ఆర్ట్ క్రియేషన్స్ చిలకలూరిపేట వారి మా ఇంట్లో మహాభారతం నాటక, నాటికలు ప్రదర్శిస్తారు. 11వ తేదీ శుక్రవారం స్టార్ బ్రదర్స్ వరంగల్ వారి చాంద్ సూరజ్, అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి ఇది అతని సంతకం, లలిత శ్రీ కళా సమితి శ్రీకాకుళం వారి, మతమా? మానవత్వమా?, యువభేరి థియేటర్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారి నా శత్రువు ప్రదర్శిస్తారు. 12వ తేదీ శనివారం వెంగళేరు థియేటర్ ఆర్ట్స్ వెంగళేరు వారి హరిలో రంగ హరి, కళానికేతన్ వీరన్నపాలెం వారి బుతువు లేని కాలం ప్రదర్శిస్తారు. 12వ తేదీ ముగింపు సభలో వీణా అవార్డ్స్ నాటకోత్సవాల బహుమతి ప్రదానోత్సవం జరుగుతుంది. 12 వ తేదీ జరిగే ముగింపు ఉత్సవంలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, కళలకాణాచి గౌరవ అధ్యక్షుడు, ప్రవాస భారతీయుడు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి, ముఖ్య సలహాదారులు మునగాల శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొంటారని డాక్టర్ సాయిమాధవ్ తెలిపారు.

లక్ష్మీదేవిగా అమ్మవారి దర్శనం

విశాలాంధ్ర-వినుకొండ: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు శుక్రవారం అమ్మవారిని శ్రీ లక్ష్మీదేవిగా అలంకరించారు. ఉదయం 10 గంటల నుంచి కుంకుమ పూజ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మిత్తింటి కృష్ణ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేష్, కోశాధికారి కన్నె గండ్ల అనంత కోటేశ్వరావు, గౌరవ అధ్యక్షులు నేరెళ్ల వెంకట పాపారావు, గౌరవ ప్రధాన కార్యదర్శి పెండ్యాల శ్రీనివాసరావు, సహ కోశాధికారి కోట వెంకట ప్రకాష్ బాబు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గ్రామ కార్యదర్శి శివప్రసాద్ బాధ్యతలు

విశాలాంధ్ర - నకరికల్లు : పంచాయితీ కార్యదర్శిగా కె.వి.శివప్రసాద్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన కె.సత్యనారాయణ నాదెండ్ల మండలం తూబాడుకు బదిలీపై వెళ్లారు. కె.వి.శివప్రసాద్ లింగంగుంట్ల సచివాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై నకరికల్లు -1 సచివాలయానికి వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

బాధ్యతలు స్వీకరించిన మాణిక్యరావు

విశాలాంధ్ర-తాడేపల్లి : బైపాస్ రోడ్డులోని మహేంద్ర ఎన్‌క్లేవ్‌లోని రాష్ట్ర చర్మకార పారిశ్రామిక అభివృద్ధి సంస్థ(లిడ్‌కాప్) కార్యాలయంలో పిల్లి మాణిక్యారావు లిడ్‌కాప్ చైర్మన్‌గా శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి, బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్య క్షులు ఉసురుపాటి సురేష్, బుల్లా సుధాకర్ విచ్చేసి పిల్లి మాణిక్యారావుని బొకేలు, శాలువాలతో సత్కరించారు.

సాగర్ కుడి కాలువ నీరు పరిశీలన

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువ ద్వారా విడుదలవుతున్న సాగునీటిని ఇరిగేషన్ అధికారులు గురువారం పరిశీలించారు. కుడికాలువకు ఇప్పటివరకు 10,000 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండగా గురువారం 500 క్యూసెక్కుల నీటిని పెంచారు. అనంతరం కుడి కాలువ గేజ్ రీడింగ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సాగర్ ప్రాజెక్ట్ గేట్స్ డీఈ మురళీధర్ మాట్లాడుతూ సాగర్ జలాశయానికి ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో కుడికాలువకు నిరంతరాయంగా నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెయిన్ కెనాల్ మానిటరింగ్ ఏఈఈ వెంకట సుబ్బయ్య, సాగర్ ప్రాజెక్ట్ గేట్స్ ఏఈఈ అనిత శ్రీ పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం ఓ నిరంతర ప్రక్రియ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మానసిక ఆరోగ్యం అనేది ఒక నిరంతర ప్రక్రియని, దీనిపై మనం ప్రతి రోజూ శ్రద్ధ తీసుకోవాల్సిందేనని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఫ్యాకల్టీ ఆఫ్ సైకాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియల్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్, ఎన్ఎస్ఎస్, ఐక్యూఏసీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 5 రోజుల పాటు నిర్వహించనున్న వరల్డ్ మెంటల్ హెల్త్ డే ఉత్సవాలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాలకు సంబంధించిన బ్రోచర్‌ను వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు ఆవిష్కరించారు. ముందుగా విద్యార్థులందరూ యూనివర్సిటీ ప్రాంగణంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు ఆత్మస్థైర్యాన్ని నింపుతాయి..

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విద్యతో పాటు క్రీడలు నిర్వహిస్తూ విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు అన్ని విద్యా సంస్థలకు ఆదర్శంగా నిలుస్తుందని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 4, 5, 6 తేదీలలో స్థానిక బీఆర్ స్టేడియంలో జరుగుతున్న ఇంటర్ గేమ్స్‌ను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గెలుపు, ఓటములను సమానంగా భావించే విధంగా విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని నింపడానికి ఈ క్రీడలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అశోక్, శేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు షేక్ కరీం, జోనల్ ప్రిన్సిపాల్ కిషోర్, సాయి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాణిక్యరావుకు శుభాకాంక్షలు తెలిపిన ఖలీలుద్దీన్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : లిడ్‌క్యాప్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పిల్లి మాణిక్యరావు ను తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర సెక్రటరీ మొహమ్మద్ ఖలీలుద్దీన్, మాజీ కార్పొరేటర్ షేక్ బాషిద్, టీడీపీ నాయకులు పార్తిబన్ తదితరులు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లి మాణిక్యరావుకి ముస్లిం సాంప్రదాయ టోపీ, చేకం ధరింపజేసి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి, పార్టీ బలోపేతానికి కృషి చేసిన పిల్లి మాణిక్యరావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన వారికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకరిస్తాం...

విశాలాంధ్ర-రెంటచింతల: మండల అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరిస్తామని మండల టీడీపీ నేతలు నూతన ఎంపీడీవో సరోజ నీదేవికి తెలిపారు. శుక్రవారం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన సరోజినీదేవిని టీడీపీ నేతలు అబ్బిరెడ్డి, గొంటు సుమంత్ రెడ్డి, బోడపాటి రామకృష్ణ, రాజ్ కుమార్, ప్రభు రాజ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేద్దామన్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలు రోగాల బారిన పడకుండా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఎంపీడీవోను టీడీపీ నేతలు కోరారు. పంచాయతీ అధికారి కోటేశ్వరరావు, రవి కిరణ్ రెడ్డి, శౌరెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పీడీగా శంకర్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా) ప్రాజెక్టు డైరెక్టర్‌గా వి.శంకర్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈయన అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తూ... ఇటీవల ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా గుంటూరు జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బదిలీపై వచ్చారు. ఇప్పటివరకూ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేసిన పావులూరి బాలమ్మ ప్రకాశం జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారిగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన డ్వామా పీడీ వి.శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలలో ఉపాధి హామీ పథకం ఉందని, ఈ పథకం అమలు చేయడంలో గుంటూరు జిల్లాను అగ్రభాగాన నిలపడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు కృషి చేస్తానని తెలియజేశారు.

ఆగిపోయిన గుండెను శ్వాస పీల్చుకునేలా చేయడమే సీపీఆర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఒక మనిషి ఆకస్మికంగా స్పృహ కోల్పోయి, శ్వాస పీల్చుకునే శక్తి లేని సమయంలో, ప్రాణాపాయ స్థితి ఏర్పడిన సమయంలో మానవ ప్రయత్నం ద్వారా ఆ గుండె తిరిగి శ్వాస పీల్చుకునేలా చేయడమే సీపీఆర్ అని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ఘంటసాల అన్నారు. చైల్డ్ గైడెన్స్ సెంటర్, రేడియోరంజన్ సంయుక్తంగా స్థానిక సంతోష్ నగర్ ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో శుక్రవారం సీపీఆర్ అవగాహన సదస్సుకు డాక్టర్ ఘంటసాల ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థులకు తల్లిదండ్రులకు సీపీఆర్ పట్ల అవగాహన కల్పించారు. స్పృహ కోల్పోయి శ్వాస తీసుకోకుండా పడి ఉన్న మనిషిని, పూర్తిగా గమనించి, అతని చాతీపై, రెండు చేతులు నిలువుగా ఉంచి, గుండెను ఒత్తుతూ, నోటిద్వారా శ్వాస అందిస్తే కొద్ది నిమిషాలకి ఆ మనిషి ప్రాణం పోసుకుని జీవించగలిగే అవకాశం ఉందని, ఒక బొమ్మ ద్వారా చేసి చూపించారు. మనిషి దైనందిన జీవితంలో కల్తీలేని పదార్థాలకు, ఫాస్ట్‌ఫుడ్స్ వంటి ఆహారపదార్థాలకు దూరంగా ఉండి, స్వచ్ఛమైన కూరగాయలు పప్పు దినుసులు ఉన్న ఆహారం తీసుకుంటే ప్రతి మనిషి ఆరోగ్యంగా జీవించగలుగుతారని ఆయన వివరించారు. కార్యక్రమంలో రేడియోరంజన్ డైరెక్టర్ ఎం సత్యవాణి, చైల్డ్ గైడెన్స్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆర్.అనిత, క్రైస్తవ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.దినమ్మ, ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి.ప్రశాంతి, అధ్యాపకులు సరోజినీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

చెత్త పన్ను ఎత్తివేత హర్షణీయం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఇచ్చిన మాట ప్రకారం చెత్త పన్ను ఎత్తివేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రకటించటం హర్షణీయమని పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ చెత్తపన్ను చెత్త పన్ను వసూళ్లను మొదటి నుంచి టీడీపీ, జనసేన పార్టీలు వ్యతిరేకిస్తూనే ఉన్నాయని, అయినప్పటికీ వ్యతిరేకతను పట్టించుకోని గత ప్రభుత్వం తన పని తాను చేసుకుపోయిందని, ఇది పేద ప్రజలకు తీవ్ర భారంగా మారిందన్నారు.

రేపు జిల్లా ఫుట్‌బాల్ ఎంపికలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ బాయ్స్ కేటగిరి సంబంధించి గుంటూరు జిల్లా ఫుట్బాల్ సెలక్షన్స్ జరుగుతున్నాయని, ఆసక్త ఉన్న వారు ఈ నెల 6వ తేదీ మధ్యాహ్నం 01:00 గంటకు పేరేచర్ల గ్రౌండ్ నందు కోచ్ బ్రహ్మాకి రిపోర్ట్ చేయవలెనని గుంటూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అండ్ జాయింట్ సెక్రటరీ కుమ్మర క్రాంతికుమార్, జిల్లా సెక్రటరీ దుర్గా మోహన్ శుక్రవారం తెలిపారు. ఎంపిక అయినవారు ఈ నెల 08, 09, 10 తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. వివరాలకు మొబైల్ నంబర్ 7337585790 లో సంప్రదించవచ్చని తెలిపారు.

కొనసాగుతున్న దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-తెనాలి : బోసురోడ్డులో వేంచేసి వున్న కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా శుక్రవారం 2వ రోజు శ్రీ సంతాన లక్ష్మీదేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. ఉదయం నుండి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. దేవాలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నిర్వాహకులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తెనాలి మండల గ్రామం నందివెలుగు, కొలకలూరు, అంగలకుదురు గ్రామాలలో కూడా విశేష పూజాధి కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. దేవిచౌక్‌లోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం, మారీస్‌పేట, చెంచుపేట, శివాజీచౌక్, రామస్వామిపేటలలో కూడా కార్యక్రమాలు కొనసాగాయి. ముత్తైదువులు కుంకుమార్చనలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: తుమ్మలచెరువు రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు నడికుడి మధ్యలో గుర్తు తెలియని దాదాపు 55 లేక 60 సంవత్సరాలు లోపు వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. మృతుడి వంటిపై తెల్ల చొక్కా తెల్ల లుంగీ తెల్ల టవల్ ఉందన్నారు. మృతుడి కాలులో గతంలో ఆపరేషన్ చేసిన రాడ్డు కూడా ఉందన్నారు. గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో ఈ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

CHANGE OF NAME

I, **CHAVALI KRISHNAIAH** (Old Name), S/o. **Chavali Venkata Sundara Rao**, Resident of Door No:4-15-78/8A, Amaravathi Road, Postal Colony, 1st Line, Guntur - 522002, Andhra Pradesh. I have changed my name as **CHAVALI VENKATA KRISHNAIAH** (New Name) S/o. **Chavali Venkata Sundara Rao**. Hereafter my name is known as **CHAVALI VENKATA KRISHNAIAH** (New Name) S/o. **Chavali Venkata Sundara Rao.**

CHANGE OF NAME

I, **MOHAMMAD KHADER MASTAN** (Old Name), S/o. **Shaik Mohammad Khasim**, Resident of Door No.22-12-113, Ooravari Street, Lalapet, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name as **SHAIK MOHAMMAD KHADER MASTAN** (New Name) S/o. **Shaik Mohammad Khasim**. Hereafter my name is known as **SHAIK MOHAMMAD KHADER MASTAN** (New Name) S/o. **Shaik Mohammad Khasim.**

విస్తరణ దిశగా సంగం డెయిరీ: చైర్మన్

విశాలాంధ్ర-పొన్నూరు : సంగం డెయిరీ పాల సేకరణ, ఉత్పత్తులను ఇతర రాష్ట్రాలకు విస్తరించడం ద్వారా పురోభివృద్ధి సాధిస్తుందని సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. సంగం డెయిరీ వార్షిక సర్వసభ్య సమావేశం వడ్లమూడిలోని సంగం డెయిరీలో శుక్రవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో కార్యకలాపాల ద్వారా సంగం డెయిరీ ఆదాయం రూ.1877.70 కోట్లు, పన్నుకు ముందు లాభం రూ.1601.90 కోట్లు, రూ.11.16 కోట్లు వరుసగా టర్నోవర్ వృద్ధిలో 17.21 శాతం పెరుగుదల నమోదు చేసిందని ఆయన పేర్కొన్నారు. కంపెనీ నికర లాభం రూ.8.88 కోట్లు సాధించిందన్నారు. అధిక పాల ఉత్పత్తి సాధించిన రైతులను ఘనంగా సత్కరించారు. సంఘం డెయిరీ డైరెక్టర్లు, పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

నాట్యంలో రాణిస్తోన్న నృత్య బాంధవి

విశాలాంధ్ర-దాచేపల్లి: చిన్నప్పటి నుంచి సంప్రదాయ నృత్యంపై చూపిన మక్కువ ఆ విద్యార్థికి ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చి పెట్టింది. నిత్య విద్యార్థిగా ఓ వైపు చదువుతో పాటు నాట్యంలో కూడా పాఠాలు నేర్చుకుంటూ అందులోను చక్కగా రాణిస్తోంది. ఈ చిన్నారి దాచేపల్లికి చెందిన విద్యార్థి అయిన బాంధవి నారాయణపురంలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. తండ్రి టీఎల్ఎన్ ప్రసాద్ స్థానిక ఉన్నత పాఠశాలలోను, తల్లి స్వర్ణ గౌరీ మాదినపాడు ప్రాథమిక పాఠశాల లోను ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. నాట్యంపై ఆ విద్యార్థికి ఉన్న మక్కువకు తల్లిదండ్రుల ప్రోత్సాహం మరింత తోడైంది. దాంతో ఒక వైపు కూచిపూడి, భరతనాట్యాన్ని నేర్చుకుంటూనే మరో వైపు వివిధ కార్యక్రమాల్లో ప్రదర్శనలు కూడా ఇస్తోంది.

ముక్త్యాలరాజా జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయపురిసౌత్: శ్రీ రాజా వాసిరెడ్డి రామ గోపాల కృష్ణ మహేశ్వర ప్రసాద్ (ముక్త్యాలరాజా) 107 వ జయంతి వేడుకలను శుక్రవారం కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగుల ఆధ్వర్యంలో విజయపురిసౌత్‌లో ఘనంగా నిర్వహించారు. కెసిపి సీనియర్ జనరల్ మేనేజర్ వి.వెంకట రమణ ముక్త్యాలరాజా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీఎం వెంకటరమణ మాట్లాడుతూ ముక్త్యాలరాజా నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి మూల పురుషుడు అని కొనియాడారు. ఐఎన్టీయుసి యూనియన్ ప్రెసిడెంట్ ఓ.శివయ్య, యూనియన్ జనరల్ సెక్రటరీ జివిఎల్ నారాయణ, సిఐటీయుసి సీనియర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.శ్రీనివాసరెడ్డి, సిఐటీయు జనరల్ సెక్రటరీ బి.మహేష్, హెచ్ఓడి లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

స్తంభం నిలబెట్టారు.. తీగలు వదిలేశారు

విశాలాంధ్ర-పెదకూరపాడు: లగడపాడు గ్రామంలో ఆగస్టు నెల 30 వతేది నాడు గాలివానకు విద్యుత్ స్థంభం పడిపోయింది. తదుపరి 4 రోజులకు స్థంభం నిలబెట్టారు. కానీ ఇంతవరకు తీగలు కనక్షన్ ఇవ్వకుండా వదిలేశారు. గ్రామంలో ఉన్న సచివాలయం విద్యుత్ ఉద్యోగికి చెప్పినా స్పందన లేదు. అధికారులు తక్షణమే స్పందించి లైన్ మరమ్మత్తులకు చర్యలు తీసుకొని విద్యుత్ సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

2కె రన్ విజయవంతం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు, పిడుగురాళ్ల శాఖ వారి ఆధ్వర్యంలో శుక్రవారం 2కె రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బ్యాంకు చైర్మన్ కె ప్రమోద్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ప్రతి సంవత్సరం జాగరూకత అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తుందని , ఈ సంవత్సరం 28 అక్టోబర్ నుండి 3 నవంబర్ వరకు జరపాలని నిర్ణయించారని తెలిపారు.

20 నెలల వేతనాలు ఇప్పించండి మహాప్రభో...

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డీఎంఈ, డీసీహెచ్ఎస్, డీఎంహెచ్ఓ, డీపీహెచ్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగో తరగతి ఉద్యోగులుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 600 మంది పనిచేస్తున్నారు. వీరికి 20 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదంటూ అనేక పర్యాయములు రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలవడానికి వచ్చినప్పటికీ కలవనివ్వడం లేదని శుక్రవారం జనసేన రాష్ట్ర కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. 20 నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికే పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే ఉద్యోగి ఆత్మహత్య కూడా చేసుకోవడం జరిగిందని తెలిపారు. కేవలం రూ.15 వేల వేతనాలు కోసం నెలకు పనిచేస్తున్నామని వాపోయారు. వాటిల్లో కూడా రూ.2 వేలు పీఎఫ్, ఈఎస్ఐ పోతాయని అన్నారు. ఎన్నికలకు ముందు అధి కారంలోకి వస్తే పవన్ కళ్యాణ్ తమ సమస్యలు పరిష్కరి స్తామని హామీలు ఇచ్చారని తెలిపారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను అనేక పర్యాయములు కలిసి ప్రజాదర్బార్‌లో వినతిపత్రం అందజేశామని కూడా చెప్పారు. అయినప్పటికీ తమ సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. మంత్రి సత్య కుమార్‌ను ఐదుసార్లు కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. ఆప్కాస్ గ్రీవెన్స్‌ను సంప్రదించగా ఉద్యోగుల పేర్లు ఆప్కాస్ నమోదు కాలేదని చెప్పారని వాపోయారు. ప్రస్తు తం ఆప్కాస్‌లో ఉద్యోగస్తుల యాడింగ్ ఆప్షన్ నిలిపివేశా రని ప్రభుత్వం నుంచి కొత్త ఉత్తర్వులు వచ్చేవరకు యాడ్ చేయలేమని చెప్పడం జరిగిందని చెప్పారు. జీతాలు లేక అప్పులు చేసి ఉద్యోగుల చేస్తున్నామని తమ సమస్యలను ఎవరు పరిష్కారం చేయడం లేదని వాపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు అంతా వివిధ ప్రాంతాల నుంచి విజయవాడ బస్టాండ్‌లో ఉండి మంత్రులను, అధికారులను కలవడానికి వస్తున్నామని చెప్పారు. నిరసన చేసే క్రమంలో ఒక మహిళా ఉద్యోగి ఎండకు నీరసించి పడిపోయారు. ఈ కార్యక్రమానికి రవి, సౌజన్య, రాజు నాయకత్వం వహించారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళన

జగన్ శవ రాజకీయాలు మానుకోవాలి: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: మాజీ ముఖ్యమంత్రి జగన్ బెంగళూరులో ఫుల్ టైమ్, రాష్ట్రంలో పార్ట్‌టైమ్ రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు. అసలు పాస్‌పోర్ట్‌కు కోర్టు ఇబ్బంది లేకుంటే లండన్‌లో ఫుల్‌టైమ్, బెంగళూరులో పార్ట్‌టైమ్ ఉంటూ ఆంధ్రా ప్రజల్ని గాలికి వదిలేసేవాడని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారాయన. జగన్ తన 5ఏళ్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో ఒక్కదాన్నైనా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పేదపిల్లలు చదువుకునే గురుకుల పాఠశాలలు, హాస్టళ్లను నిర్వీర్యం చేశారని వాపోయారు. నా బీసీలు, నా ఎస్సీలని మాటల కోతలు కోసిన జగన్మోహన్ రెడ్డి, ఆ ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలను చదువుకునే హాస్టళ్లలో బాత్రూమ్‌లు రిపేర్ గానీ, మంచినీళ్ల ట్యాప్ వేయించడం గానీ చేయలేదన్నారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్‌ను ఆయన నివాసంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మర్యాదపూర్వకంగా కలిశారు. తన శివశక్తి ఫౌండేషన్ ద్వారా వినుకొండ నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల విద్యార్థుల సౌకర్యాల కోసం రూ.15 లక్ష లు విరాళంగా ఇస్తానని మంత్రి లోకేష్‌కు చెప్పినట్లు ఎమ్మెల్యే జీవీ, ఆయా హాస్టళ్లలో సౌకర్యాల కల్పన, మరమ్మతులు, ఆట వస్తువుల కొనుగోలు వంటి అవస రాలకు ఈ మొత్తం ఉపయోగించుకోవాలని కోరారు. అలానే తన తల్లి పేరిట మహిళా జూనియర్ కాలేజీ లేదా మహిళా హైస్కూల్ పెడితే కావాల్సిన స్థలం, నిర్మాణ వ్యయంలో 25% చెల్లించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఇక జగన్ రెడ్డి రాష్ట్రాన్ని 14 లక్షల కోట్ల అప్పులపాలు చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. జనాన్ని లూటీ చేసి జనాన్ని అప్పుల్లో ఊబిలోకి నెట్టారన్నారు. భవిష్యత్‌లో ఆయన జైలుకి పోవడం కూడా ఖాయమన్నారు. ఇప్పటికైనా జగన్ మారాలని, శవరాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

ప్రధానోపాధ్యాయులుకు సత్కారం

విశాలాంధ్ర-పెదకూరపాడు : ప్రధానోపాధ్యాయులుగా గౌరవ థామస్ బాధ్య తలు నిర్వహించి, గత కొద్దిరోజుల క్రితం ఆర్‌సీఎం ప్రైమరీ పాఠశాల పేరేచర్లకు బదిలీ అయిన సందర్భంగా పెదకూరపాడు మండల విద్యాశాఖ అధికారులు వై.ప్రసాద్ రావు, టి.సత్యనారాయణ దుశ్శాలువాతో పెదకూరపాడు ఎంఈఓ కార్యాలయంలో సత్కరించారు.
మంచి ఉపాధ్యాయుడు, మితభాషి, విద్యార్థులను మంచిగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడని అధికారులు తెలియజే శారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగభూషణ్ రెడ్డి, సమగ్ర శిక్ష సిబ్బంది జయప్రకాష్, శివ, రవిలాల్ నాయక్, జ్యోతి, వీరమ్మ, హుస్సేన్ బి పాల్గొన్నారు.

ఎంఈవో2 కు భారీ శిక్ష

విశాలాంధ్ర-యడ్లపాడు: యడ్లపాడు మండల ఎంఈఓ 2 గా విధులు నిర్వహిస్తున్న ఎన్.అరుణ కుమారికి 2 ఇంక్రిమెంట్లు నిలుపుదల, క్రమశిక్షణా చర్యలతో పాటు దాదాపు 21 లక్షల రూపాయలను ఆమె నుండి ఎందుకు వసూలు చేయకూడదో వివరణ ఇవ్వవలసిందిగా కోరుతూ ఉన్నతాధికారుల నుండి తాఖీదు అందిన వైనమిది.
గతంలో చిలకలూరిపేట శారదా జడ్పీ పాఠశాల హెచ్ఎం గా విధులలో వుండి నాడు నేడు పనులలో భాగంగా జరిగిన పాఠశాల పనులలో ఇసుము, ఇసుక, సిమెంటు, తదితర సామగ్రి కొనుగోలుకు సంబంధించిన అవకతవకల ఫలితంగా ఈ ఉత్తర్వులు వెలువడినట్లు ఉత్తర్వులలో వివరించారు.

లోకేష్‌కు విరాళాలు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : వరద బాధితులను ఆదుకునేందుకు ఉండ వల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్‌ను కలిసి పలువురు ప్రముఖులు విరాళాలు అందజేశారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో పి.ఈశ్వర్ కుమార్ రూ.5 లక్షలు, కె.కల్యాణ్ బాబు రూ.3 లక్షల విరాళం అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన యడ్లపల్లి సుస్మిత రూ.1,11,111 విరాళం అందజేశారు. అమెరికా డల్లాస్‌కు చెందిన కనికంటి సింధూర రూ.లక్ష విరాళం అందజేశారు. కమటం శ్రీనివాసరావు రూ.20 వేల విరాళం అందజేశారు. కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలిచిన దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

ధనలక్ష్మి దేవిగా అమ్మవారు

విశాలాంధ్ర-అమరావతి : అమరావతిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రుల మహోత్సవ సందర్భంగా రెండవ రోజు శుక్రవారం ధనలక్ష్మి దేవిగా వాసవి అమ్మవారు పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరావతిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో సుమారు రూ.40 లక్షలతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర అమ్మవారి దేవస్థాన కళ్యాణమండపం కమిటీ అధ్యక్షుడు చేగు రాము, సెక్రటరీ పసుమర్తి శివ సుబ్బారావు, కమిటీ గోకవరపు అమర్నాథ్, మాజేటి అనుదీప్ ఆధ్వర్యంలో అలంకారము చేశారు. ఆర్యవైశ్య మహిళా మండలి వారిచే కుంకుమ పూజ లలితా సహస్రనామ పారాయణము మణిద్వీప వర్ణన కార్యక్రమాలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

మరో గబ్బిలం పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వర్తమాన పరిస్థితులను తన కవిత్వంలో నిమిడీకృతం చేసి, సమాజంలో మార్పు కోసం సరళమైన శైలిలో కవిత్వాన్ని వెలువరిస్తున్న కవయిత్రి గంగవరపు సునీత అని పలువురు సాహితీవేత్తలు, కవులు ప్రశంసించారు. పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో శుక్రవారం గంగవరపు సునీత రచించిన మరో గబ్బిలం కవితాసంపుటిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కవులు, సాహితీ విమర్శకులు మాట్లాడుతూ నాటి జాషువా గబ్బిలం వెలువరిస్తే, దానికి కొనసాగింపుగా కవి ఎండ్లూరి సుధాకర్ కొత్త గబ్బిలం వెలువరించారని, ప్రస్తుత సమాజంలో ఉన్న అన్ని అంశాలను తడుముతూ సునీత మరో గబ్బిలం వెలువరించటం అభినందనీయమన్నారు. మాదిగల సామాజిక సాంస్కృతిక జీవితాన్ని తన కవితల్లో ఇమిడించిన సునీత, సామాన్య ప్రజల భాషలో కవిత్వం రాయడం విశేషమన్నారు. సభకు ప్రముఖ కవి ఆదూరి వెంకటరత్నం అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీ విమర్శకులు గుంటూరు లక్ష్మీనరసయ్య హాజరయ్యారు. పుస్తక సమీక్షను డాక్టర్ పీవీ సుబ్బారావు నిర్వహించగా కవులు, సాహితీ విమర్శకులు పొనుగోటి కృపాకర్, విడదల సాంబశివరావు, బద్ధిపూడి జయరావు, పొత్తూరు సీతారామరాజు, దుగ్గన పల్లి ఎజ్రాశాస్త్రి, నూకతోటి రవికుమార్, ఉసురుపాటి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రులు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో రెండవ రోజైన శుక్రవారం దేవి శరన్నవరాత్రులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మండలంలో పలు గ్రామాలలో గల ఆలయాలను భక్తులు, మహిళలు అధికసంఖ్యలో సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర దేవి ఆలయంలో శ్రీ వాసవి అమ్మవారు కౌమారీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా మండలంలో విప్పర్ల గ్రామంలో గల శ్రీ వల్లభేశ్వర స్వామి ఆలయంలో కామాక్షి అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు, మహిళలు అమ్మవార్లను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రివేళల్లో ఆలయాల ఆవరణలో భజనా కార్యక్రమాలు నిర్వహించారు.

వర్శిటీ ఆచార్యులకు అరుదైన పురస్కారం

విశాలాంధ్ర-మంగళగిరి : విశ్వవేదికపై అంతర్జాతీయ స్థాయిలో ఆసియా ఖండంలోని ఎన్నో దేశాల పరిశోధనా రంగ నిపుణుల మధ్య జరిగిన సదస్సులో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని వృక్షశాస్త్రం, సూక్ష్మజీవ శాస్త్ర విభాగంలో ఆచార్యులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆచార్య అడిపూడి అమృతవల్లి విశ్వవిద్యాలయ పేరు ప్రఖ్యాతులను, కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేశారని అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయం విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఇలాంటి ఉన్నతమైన ఆలోచనలతో సమాజానికి తోడ్పడేలా చేసే విజ్ఞాన పరిశోధనలకు తగిన విధంగా సహాయ సహకారాలను అందిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో పురస్కారం అందుకున్న సందర్భంగా ఆచార్య అమృతవల్లిని విశ్వవిద్యాలయ ఇన్‌ఛార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి, ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య బి.సింహాచలం అభినందించారు.

బాలీమార్ కంపెనీ ముఠా కార్మికుల సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ: కేంద్ర గిడ్డంగుల్లో పని చేస్తున్న ముఠా కార్మికులకు పని కల్పించాలని ఏఐటీ యూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య డిమాండ్ చేశారు. రాయనపాడులో శుక్ర వారం జరిగిన ముఠా కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలీమార్ లారీ అండ్ కో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రాయనపాడులో త్వరలో ప్రారంభం కానున్న కోల్డ్ ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలో ముఠా కార్మికులకు పని కల్పిం చాలని డిమాండ్ చేశారు. 40 సంవత్సరాలుగా కేంద్ర గిడ్డంగులను నమ్ముకుని దాదాపు 162 మంది ముఠా కార్మికులు నిరంతరం అక్కడే ఉంటూ పని ఉన్న లేక పోయినా కనిపెట్టుకొని ఉన్నారని తెలిపారు. అలాంటి వారికి కేంద్ర గిడ్డంగులను లీజుకు తీసుకున్న కంపెనీలు అక్కడ ఉన్న ముఠా కార్మికులకు పని కల్పించాలన్నారు. అదేవిధంగా సామాజిక భద్రత కోసం పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఐఎన్టీ యూసీ నాయకుడు ప్రసాద్ మాట్లాడుతూ కనీస వేతనాలు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మేరకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బాలీమార్ కోల్డ్ ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీ ముఠా కార్మికులు పని కల్పించాల న్నారు. కార్మికులు ఐక్యంగా ఉండాలని ఐక్యతతో ఏదైనా సాధించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీలు బసవయ్య, వీర రాఘవ రాజు నాగేశ్వరరావు, గోపి, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర- విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటకు బదిలీపై వచ్చిన ఎంపీడీవో సీహెచ్‌చిన్న రాట్నాలు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణాజిల్లా చల్లపల్లి ఎంపీడీవోగా పని చేస్తున్న ఆయనను ఉన్నతాధికారులు విస్సన్నపేట బాధ్యతలు అప్పగించిన విషయం పాఠకులకు విధితమే ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో ఎస్. వెంకటరమణను గుంటూరు జిల్లా భట్టిప్రోలు మండలానికి బదిలీ చేశారు. నూతనంగా చేరిన ఆయనను పలువురు అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే అధికారుల విధి - ఎమ్మెల్యే బోడే

విశాలాంధ్ర-పెనమలూరు : ప్రజా సమస్యల పరిష్కారమే అధికారులు విధిగా చేపట్టాలని ఎంఎల్యే బోడే ప్రసాద్ తెలిపారు. పెండింగ్ పనులు వెంటనే గుర్తించి తన దృష్టికి తీసుకు వస్తే పనులు పూర్తి చేద్దామన్నారు. అధికారులు నాయకులు సమన్వయంతో ముందుకు నడుద్దామన్నారు. వరద బాధితులకు న్యాయం, రైతులకు నష్టపరిహారం పంపిణీ, మురుగు సమస్యల పరిష్కారం తదితర సమస్యల పై చర్చించారు.

మైత్రీ మెగా వస్త్రదానం-2వేల మందికి దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్వచ్ఛతా హి సేవలో భాగంగా మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని గత వారంలో మైత్రీ ఫౌండేషన్ ప్రజల నుంచి సేకరించిన పాత బట్టలను ఈరోజు పట్టణంలోని నారాయణపురం, రైలుపేట, వైయస్సార్ కాలనీ, ఖాలేఖాన్ పేట మంచినీళ్ళ కాలువ మొదలైన ప్రాంతాలలో రోడ్డు పక్కన గుడిసెలలో నివసించే యనాదులకు, పేదవారికి అందజేశారు. 500 మంది పిల్లలు,1500 మంది ఆడవాళ్లకు, మగవాళ్లకు బట్టలు అందచేశారు.

రెండవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో శ్రీ కొండాలమ్మ దర్శనం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలం లోని వేమవరం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములలో భాగముగా రెండవ రోజైన శుక్ర వారం శ్రీ అమ్మవారికి తెల్లవారు ఝామున ప్రత్యేక అభిషేక ములు నిర్వహించగా, జగన్మాత శ్రీ కొండలమ్మ అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణగా భక్తులకు దర్శనము ఇచ్చారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం ప్రాతః కాలార్చన అనంతరం గం.09.00ల కు సహస్రనామ కుంకుమార్చన, శ్రీ లలితా, శ్రీ సూక్త హవనం మరియు సమస్త ఐశ్వర్యములు కలుగు శ్రీ లలితా, శ్రీ సూక్త హోమం అత్యంత వైభవముగా జరిగాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం గం.01.00కు శ్రీ అమ్మ వారి దేవస్థానం నందు శ్రీ ప్రసన్న వేంకటేశ్వర భజన సమాజం వారిచే భజనా కార్యక్రమం నిర్వహించామని అలాగే మధ్యాహ్నం గం.03.00 లకు శ్రీ వేణుగోపాల భజనా సమాజం, చిన ముత్తేవి వారిచే భజన కార్యక్రమాన్ని అనంతరం సాయంత్రం గం.05-30 ని.లకు సాయంకాలార్చన, ఊంజల్ సేవ, పంచహారతులు, మంత్ర పుష్పములు, అనంతరం చతుర్వేద స్వస్తి నిర్వహించడం జరిగిందని అన్నారు. సాయంత్రం గం.07.30 లకు నాట్యమయూరి బాల అవార్డ్ గ్రహీత పాదర్తి సిస్టర్స్ యశస్విని మరియు దివ్యశ్రీ గుడివాడ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన, రాత్రి: గం.09.00 లకు శ్రీ కొండాలమ్మ తల్లి నాట్య మండలి, వేమవర పాలెం వారిచే నాటక ప్రదర్శన జరిగిందని తెలిపారు. అలాగే శ్రీ అమ్మ వారి దేవస్థానం నందు నేడు జరగబోయే కార్యక్రమాల వివరాలను తెలియజేస్తూ ఉదయం ప్రాతఃకాలార్చన అనంతరం గం.09.00లకు సహస్రనామ కుంకు మార్చన, శ్రీ గాయత్రి మూల మంత్ర హవనములు మరియు సర్వ శ్రేయస్సు కలుగు శ్రీ గాయత్రి హోమం అత్యంత వైభవముగా జరుపబడు నని తెలిపారు.

హోంగార్డ్స్ సిబ్బందికి దర్బార్ పెరేడ్ : జిల్లా ఎస్పీ

పోలీస్ కార్యాలయ ప్రాంగణాన్ని మిలటరీ క్యాంపస్‌గా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా శుక్రవారం జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ మరియు హోంగార్డ్స్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని పరిష్కరించే దిశగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు దర్బార్ పెరేడ్ నిర్వహించారు. హోంగార్డ్స్ కూడా సివిల్ మరియు ఏఆర్ సిబ్బందితో సమానంగా విధులు నిర్వహిస్తున్నారని, సిబ్బంది సంక్షేమమే మొదటి ప్రాధాన్యత అన్నారు. మన కృష్ణాజిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణాన్ని మిలటరీ క్యాంపస్‌లా తీర్చిదిద్దాలన్నారు. ఎస్పీ ఆర్ గంగాధరరావుకు పెరేడ్ కమాండర్ అడ్మిన్ ఆర్ఐ సతీష్ కుమార్ గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం ఏఆర్ అడిషనల్ ఎస్పీ (ఇంచార్జ్ అడ్మిన్) ఎస్‌విడి ప్రసాద్ మరియు పెరేడ్ కమాండర్‌తో కలిసి పరేడ్‌లో పాల్గొన్న ప్రతి ఒక్క సిబ్బంది టర్నోవర్‌ను పరిశీలించారు. నీట్ టర్నౌట్ కలిగిన సిబ్బందికి రివార్డులు ఇచ్చారు. అనంతరం సిబ్బంది చేసిన పెరేడ్‌ను వీక్షించి వారి నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఎస్పీ గంగాధరరావు మాట్లాడుతూ ఆగస్టు 15 పెరేడ్ లాంటి చూడచక్కని పెరేడ్‌ను నిర్వహించిన ఏఆర్ సిబ్బంది మరియు హోంగార్డ్స్ సిబ్బందిని అభినందించారు. జిల్లాలో ఈ మధ్య జరిగిన సంఘటనలు మరియు శాంతి భద్రత సమస్యల నేపథ్యంలో జిల్లా ఏఆర్, స్పెషల్ పార్టీ మరియు హోంగార్డ్స్ సిబ్బంది విశ్రాంతి లేకుండా పని చేసిన తీరు అభినందనీయమని కొనియాడారు. హోంగార్డ్ సిబ్బంది ఏఆర్ మరియు సివిల్ పోలీస్ సిబ్బందితో కలిసి విధులు నిర్వహించారు. మీరు మంచి చేస్తే ఆ గౌరవం కృష్ణాజిల్లా పోలీస్‌కు దక్కుతుందని జిల్లా గౌరవం మరియు ప్రతిష్ట కోసం అందరూ పని చేయాలన్నారు.

సీఎం సహాయనిధికి ఏపీబీఆర్ఎఫ్ రూ.లక్ష విరాళం అందజేత

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్ర ప్రదేశ్ బ్యాంక్ రిటైరీస్ ఫెడరేషన్ (ఏపీబీఆర్ఎఫ్) తరుపున ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)కి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఏపీబీఆర్ఎఫ్ నాయకత్వం, అధ్యక్షుడు బీవీవీ. కొండలరావు, ప్రధాన కార్యదర్శి ఏ. ఎల్లారావు, సంయుక్త ప్రధాన కార్యదర్శులు పి. వీరారెడ్డి, వి. జగన్మోహన్ రావు, కోశాధికారి టీ.నరేందర్ దేవ్‌తో కలిసి సీఎంఆర్ఎఫ్‌కి లక్ష రూపాయల చెక్కును రాష్ట్ర మంత్రి ఎస్. సవిత ద్వారా అందజేశారు. ఈ సందర్భంలో మంత్రి మాట్లాడుతూ రిటైరీస్ చేసిన విశేష సేవలను ప్రశంసించారు, ముఖ్యంగా కష్టకాలంలో బాధితులను సాయపడటంలో వారి దాతృత్వాన్ని గుర్తించి అభినందించారు. ఈ విరాళం ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అండగా ఉండటానికి, వివిధ విపత్తుల వల్ల ప్రభావితమైన బాధితులను ఆదుకోవటానికి సహాయపడు తుందన్నారు. పదవీవిరమణ తరువాత కూడా సమాజానికి సేవ చేయడం ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ రిటైరీస్ ఫెడరేషన్ కర్తవ్యంగా భావిస్తుందన్నారు. సేవా కార్యక్రమాలలో ముందుండి కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఏపీబీఆర్ఎఫ్ నాయ కత్వం వారి సేవలను గుర్తించి సత్కరించిన మంత్రి సవితకి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సత్కార్యాలకు తమ మద్దతు కొనసాగిస్తామన్నారు.

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

విశాలాంధ్ర - బంటుమిల్లి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎస్.జగన్ మోహనరావు సభకు అధ్యక్షత వహించి ముఖ్య సందేశం వినిపించారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యాన్ని మనం కాపాడుకుంటూ, మన దేశాన్ని మన స్వచ్ఛంగా ఉంచుకోవడమనే కర్తవ్యంగా భావించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. జగన్మోహనరావు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛ భావాన్ని స్వచ్ఛ సంస్కారాన్ని పెంచుకోవాల్సిందిగా పిలుపు నిచ్చారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.బి.ఆనందకుమార్ సారథ్యంలో ఈ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ బి.దేవ పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంకు రూ.1.75లక్షలు అందజేసిన 'స్నేహ పరిమళం వాకర్స్ అసోసియేషన్' సభ్యులు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గత నెల వచ్చిన తుఫాను ద్వారా నష్టపోయిన విజయవాడ సింగ్ నగర్ ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును "స్నేహ పరిమళం వాకర్స్ అసోసియేషన్" సభ్యులు శుక్రవారం కలిసి లక్ష 75 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా స్నేహ పరిమళం వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి రాము, గౌరవ అధ్యక్షులు డాక్టర్ రాజా సిద్ధార్థ, అధ్యక్షులు జి ఎస్ ఆర్ చౌదరి, కార్యదర్శి త్రిపురమల్లు అశోక్ కుమార్‌లు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా 150 మంది వాకర్స్ స్నేహ పరిమళం సంస్థ ద్వారా పేద విద్యార్థులకు స్కాలర్షిప్‌లు, ప్రకృతి వైపరీత్యాల బారిన పడ్డ ప్రజలకు ఇతోధికంగా ఆర్థిక సహాయం, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వంటి సంస్థలకు చేయూతను అందిస్తున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో సభ్యులు డి చౌదేశ్వరరావు, కె ఉదయ శంకర్, ఏ శివరామకృష్ణ, వెంకటరమణ, వివిఎల్ నరసింహారావు, తదితరులు ఉన్నారు.

వరద బాధితులకు కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ: జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు సర్వింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ బుడమేరు వరద ముంపుకి గురైన అనాథ కుటుంబాలకు చెందిన ప్రాథ మిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల కుటుంబాలకు 170 కుటుంబాలకు ఒక్కొక్కరికి 1000 రూపాయలు విలువ కలిగిన, మానసిక వికలాంగ విద్యార్థులకు 15 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1500 విలువ కలిగిన కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో సర్వింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గద్దం చంద్రశేఖర్, సుదర్శన్ ఫౌండేషన్ చైర్మన్ బాణాల జగదీష్ సీనియర్ ఉపాధ్యాయులు కే నెహ్రూ పాల్గొన్నారు. దాతలకు కాలనీ ప్రజలు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

యువకుడి దారుణ హత్య

- కత్తితో గుండెలో పొడిచి హతమార్చిన దుండగులు
- చికిత్స పొందుతూ మృతి చెందిన యువకుడు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): అక్రమ సంబంధ విషయంలో గొడవపడి ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన శుక్రవారం విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కొత్తపేట తమ్మినవారివీధికి చెందిన పిల్లి సాయి కుమార్ అలి యాస్ నాని ఏసీ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ఓవివాహి తతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడు. అదే ప్రాంతా నికి చెందిన కొండా యోహోవా అలియాస్ పెద్ద చిచ్చాతో అక్రమ సంబంధంపై గొడవ జరిగింది. గురువారం రాత్రి యువకులు గొడవ పడ్డారు. పోలీసులకు సమాచారం రావడంతో ఘటన స్థలానికి చేరుకుని ఇరువురని సర్దిచెప్పి పంపించారు. అర్ధరాత్రి పెద్దచిచ్చా అతని స్నేహితులతో కలిసి సాయికుమార్ పై కత్తితో దాడి చేశారు. రక్తపు మడుగులో యువకుడిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వం హామీలను అమలు చేయాలి

ఏఐటీయూసీ గౌరవఅధ్యక్షుడు గూడపాటి ప్రకాష్

విశాలాంధ్ర - గుడివాడ : ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ఏఐటీయుసి గౌరవాధ్యక్షుడు గూడపాటి ప్రకాష్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరు రోడ్డులోని సీపీఐసెంటర్‌లో ఏఐటీయూసీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ కొమ్ముల సురేష్ అధ్వర్యంలో ఉచిత ఇసుక ఇవ్వాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. కొమ్ముల సురేష్‌తో కలసి గూడపాటి ప్రకాష్‌బాబు మాట్లాడుతూ ఏఐటీయూసీ అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ఇసుక ఇవ్వాలని కోరుతూ నిరసన తెల పడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు సమయంలో ఇచ్చిన హామీ ఉచిత ఇసుక ఇస్తామన్నారు. నేడు ఇసుక లేకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు జీవనం సాగించలేకపోతున్నారన్నారు. తక్షణమే ఇసుకను అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. షేక్ ఖదీర్, యం.శేఖర్, టి.రాంబాబు, టీ.నాగరాజు, డి.అప్పారావు, పి.దానయ్య, జి.శ్రీనివాసు పాల్గొన్నారు.

మండలంలో నేడు విద్యుత్ బంధు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలో అనగా ది. 05న శనివారం పెదపారుపూడి మండల పరిధిలో ఉదయం 8.00 నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు విద్యుత్ లైన్స్, సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేయబడును అని వినియోగదారులకు ప్రజలు సహకరించవలసిందిగా గుడివాడ విద్యుత్ ఏ ఈ టీ. రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

కల్తీ విత్తనాలు అమ్మిన కంపెనీపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- ఏ కొండూరు : అతివృష్టి అనావృష్టి వల్ల పంటలు నష్టపోయి రైతులు అప్పుల పాలవుతుంటే కల్తీ విత్తనాలు అమ్మి రైతులను మరింత అప్పుల పాలు చేస్తున్న దళారి వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మేకల డేవిడ్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఏ కొండూరు గ్రామానికి చెందిన కౌలు రైతులు తిరువూరు పట్టణానికి చెందిన గణేష్ సాయి అండ్ పెస్టిసైడ్స్ షాపులో గత జూన్ చివరి వారంలో సాయి కృప 333, అదే కంపెనీకి చెందిన తేజ-9. రకముగల మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలు కొనుగోలు చేసి ఏడెకరాల మెట్ట భూమిలో విత్తనాలు సాగు చేశారని నేటికీ వంద రోజులు కావస్తున్న పంట దిగుబడి కనిపించడం లేదని పంటకు పుష్కలంగా నీరు అందించి సకాలంలో ఎరువులు పురుగు మందులు వ్యవసాయ అధికారులు సూచనతో పంటకు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. పంట ఎదుగుదల లేక పోవటంతో విత్తనాలు కొనుగోలు చేసిన షాపు యజమానితో అనేక సందర్భాల్లో పంట ఎదుగుదల లేదని కనీసం గజం ఎత్తు కూడా ఎదగలేదని చెప్పడం జరిగిందని అయినా డీలర్ స్పందించలేదని డేవిడ్ అన్నారు. ఎకరానికి 50 వేల రూపాయలు పెట్టుబడి అయిందని ఎకరం కౌలుకు 20 వేల రూపాయలని మొత్తం కలిపి ఎకరానికి 70000 వేల రూ.లు ఖర్చు అయిందని వడ్డీ కి అప్పులు తెచ్చి పంట సాగు చేస్తే నకిలీ విత్తనాలు ఇచ్చి మోసం చేశారని అప్పులు తీర్చే దారి లేక అప్పులు ఇచ్చినవారు డబ్బులు అడుగు తుంటే గౌరవంగా బ్రతికిన మేము మొఖం చాటువేసి తిరిగే పరిస్థితి వచ్చింది అని ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం ఇప్పించాలని లేనియెడల చావే శరణ్యమని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం రైతులతో కలిసి ఏ కొండూరు తాసిల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మూడు రాముకి అలాగే.ఏ కొండూరు వ్యవసాయాధికారి కార్యాలయ ఏవో టిప్పు సుల్తాన్ కి పంట నష్టపరిహారం అందించాలని అలాగే కల్తీ విత్తనాలు అమ్మిన డీలర్ని తయారుచేసిన కంపెనీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మెమోరాండం అందించారు. కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా నాయకులు ముచ్చింతల వెంకటేశ్వరావు, భీమాల వెంకటేశ్వరరావు, భూక్య తిరుపతి రావు బి స్వామి, బాధిత రైతులు అక్కసాని రంగారావు, అక్క సాని రాఘవులు కౌలు రైతులు కొండూరు సుధారాణి, కాళ హస్తి విజయలక్ష్మి, ఏ. మారేశ్వర్‌రావు, బి.సూరిబాబు తదిత రులు పాల్గొన్నారు. ఏ కొండూరు మండల వ్యవసాయ అధికారి టిప్పు సుల్తాన్ కి వినతి పత్రం ఇస్తున్న కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మేకల డేవిడ్ పాల్గొన్నారు.

20 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణం

విశాలాంధ్ర-నందిగామ: ఈరోజు నందిగామ మండలం ఐతవరం గ్రామంలో ఎన్ఆర్ఈ జీఎస్ నిధులు ద్వారా సీసీ రోడ్లు నిర్మాణం కొరకు గౌరవ సంది గామ శాసన సభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య గ్రామానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేసి ఉన్నారు.ఆ రోడ్లకు ఈరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హోంశాఖ మాత్యులు గౌరవ శ్రీ వసంత నాగేశ్వరావు, నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిని,గ్రామ పంచాయితీ సర్పంచ్ మరియు గ్రామ తెలుగుదేశం, జనసేన, కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగినది.

కోగంటి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి సత్యనారా యణ (బాబు) జన్మదినం సందర్భంగా కంచికచర్ల జన సైనికులునక్కలంపేట ఆయన స్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించి ఆయనకు పుష్ప గుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నాయిని సతీష్, తోట ఓంకార్, దేవి రెడ్డి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

ఇండియా పోస్ట్‌తో అమెజాన్ ఒప్పందం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తమ దేశవ్యాప్త లాజిస్టిక్స్ భాగస్వామ్యాన్ని పటిష్టం చేసుకునేందుకు అమెజాన్ ట్రాన్స్‌పోర్టేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (అమెజాన్ ఇండియా), డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ (ఇండియా పోస్ట్) వ్యూహాత్మక అవగాహన ఒప్పందాన్ని ప్రకటించాయి. అమెజాన్ కస్టమర్ సెంట్రిసిటీ, సాంకేతిక నైపుణ్యాన్ని ఇండియా పోస్ట్ విస్తారమైన లాస్ట్ మైల్ డెలివరీ నెట్‌వర్క్ దశాబ్దాల నైపుణ్యంతో కలపడం ద్వారా, ఈ-కామర్స్ లాజిస్టిక్స్‌లో బెంచ్‌మార్క్‌లను పునర్నిర్వచించడమే ఈ సహకారం ఉద్దేశం. అవగాహన ఒప్పందం ప్రకారం, సామర్థ్యాలను పెంచేందుకు, వన రుల వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడానికి, వారి లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లలో సామర్థ్య భాగస్వామ్యాన్ని అన్వేషించేందుకు రెండు సంస్థలు అంతరాయం లేని సమగ్రతను, జ్ఞాన మార్పిడి ద్వారా కార్యకలాపాలను చేరువగా ఉంటూ, కాలానుగుణంగా నిర్వహిస్తూ వస్తారు. కూటమి అమెజాన్ వినియోగదారులకు ముఖ్యంగా భారతదేశం లోని మారుమూల, గ్రామీణ ప్రాంతాల్లో డెలివరీ అనుభవాన్ని పెంచుతూ పరస్పర వృద్ధిని పెంచుతుంది.

వీఆర్ఓ రామకృష్ణకు సన్మానం

విశాలాంధ్ర - బంటుమిల్లి : గ్రామ రెవిన్యూ అధికారి రామకృష్ణ గ్రామ ప్రజలకు చేస్తున్న సేవలు అజరామరమని పెదతుమ్మిడి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. మండల పరిధిలోని పెదతుమ్మిడి గ్రామ రెవిన్యూ అధికారిగా రెండు పర్యాయాలు విధులు నిర్వహించిన నారగాని అమల రామకృష్ణ మరల మూడోసారి గ్రామానికి గ్రామ రెవిన్యూ అధికారిగా రావడంతో గ్రామ స్తులు ఆనందం వ్యక్తం చేస్తూ దుశ్శాలువలతో పూలమాలలతో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు మురాల వెంకటేశ్వరరావు, అర్జ మంచి మాట్లాడుతూ విద్యార్థులకు సర్టిఫికెట్ల విషయంలో, అర్హులైన నిరుపేదలకు నివేశన స్థలాలు అందించడంలో ముఖ్యభూమిక పాటించిన వ్యక్తి అని, అటువంటి అధికారి పెదతుమ్మిడి గ్రామానికి బదిలీపై రావడం చాల ఆనందంగా ఉందని పెదతుమ్మిడి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ ఆహ్వాన సన్మాన కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.

అగ్రస్థానంలో ఉన్న ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ 99.35 శాతం క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తిని ప్రకటించింది, ఇది దేశంలోని అన్ని జీవిత బీమా కంపెనీలలో అత్యధికం. ముఖ్యంగా, సగటు క్లెయిమ్ సెటిల్మెంట్ టర్నరౌండ్ సమయం కేవలం 1.2 రోజులుగా వుంది. అలాగే, ఈ కాలంలో కంపెనీ సెటిల్ చేసిన డెత్ క్లెయిమ్ మొత్తం విలువ రూ. 381.24 5.ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్ సర్వీస్ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ శ్రీ అమిష్ బ్యాంకర్ మాట్లాడుతూ, "లైఫ్ ఇన్సూరెన్స్ అనేది సంపాదిస్తున్న సభ్యుడు లోకాన్ని వదిలి పోయినపుడు కుటుంబానికి ఆర్థిక భద్రతను అందించే ఉత్పత్తి. అందువల్ల, మేము ప్రతి క్లెయిమ్ ను అత్యంత జాగ్రత్తగా మరియు వేగంగా ప్రాసెస్ చేస్తాము. సంబంధించి మేము వ్యక్తిగత డెత్ క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి 99.35 శాతం కలిగి ఉన్నాము. నాన్- ఇన్వెస్టిగేటివ్ డెత్ క్లెయిము సెటిల్మెంట్ చేయడానికి తీసుకున్న సగటు సమయం కేవలం 1.2 రోజులు. పరిశ్రమలో అత్యుత్తమమైన వాటిలో కూడా మా క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియో అత్యుత్తమమైనదని మేము విశ్వసిస్తున్నాము. ఇదే కాలానికి, మేము మొత్తమ్మీద రూ. 381.24 కోట్లు సెటిల్ చేశాము.

సుందరం ఫైనాన్స్ కస్టమర్లకు క్రెడిట్ లైఫ్ సొల్యూషన్స్‌ని అందిస్తున్న హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్

విశాలాంధ్ర-విజయవాడ: ప్రముఖ బీమా సంస్థల్లో ఒకటైన హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ సుందరం ఫైనాన్స్‌తో ఎంఓయూ చేసుకుంది. ఈ సందర్భంగా హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ మేనేజింగ్ డైరెక్టర్ విభా పదాల్కర్, సుందరం ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ లోచన్ మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా, సుందరం ఫైనాన్స్ వినియోగదారులకు వాణిజ్య వాహనాలు, కార్లు, ట్రాక్టర్లతో సహా వివిధ రుణ విభాగాలలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ గ్రూప్ క్రెడిట్ ప్రొటెక్ట్ ప్లస్ బీమా ప్లాన్‌లను హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ అందిస్తుందన్నారు. 1954లో స్థాపించబడిన సుందరం ఫైనాన్స్ అనేది లిస్టెడ్, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ విస్తృత శ్రేణి ఆర్థిక సేవలు, ఉత్పత్తులను అందించడానికి ప్రసిద్ధి చెందిందన్నారు. కంపెనీ బలమైన అసెట్ బేస్, అగ్రస్థాయి క్రెడిట్ రేటింగ్‌లు, పటిష్ట విలువలకు పేరు పొందిందని, కంపెనీ భారతదేశం అంతటా 700 బ్రాంచీల విస్తృత నెట్‌వర్క్‌ను కలిగి ఉం దన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ గ్రూప్ క్రెడిట్ ప్రొటెక్ట్ ప్లస్ ఇన్సూరెన్స్ ప్లాన్ అనేది రుణగ్రహీతకు కీలకమైన ఆర్థిక రక్షణ. అన్నారు. ఈ భాగస్వామ్యం సుందరం ఫైనాన్స్‌కి హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ జీవిత బీమా ఉత్పత్తులను అలాగే హెచ్ డీఎఫ్‌సీ లైఫ్ గ్రూప్ క్రెడిట్ ప్రొటెక్ట్ ప్లస్ ఇన్సూరెన్స్ ప్లాన్‌ను వారి కస్టమర్ బేస్‌కు అందించడానికి వీలు కల్పిస్తుందన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఉద్యోగులకు సన్మానం

విశాలాంధ్ర - ఘంటసాల : ఘంటసాల మండలంలో మండల అభివృద్ధి కార్యాలయం పరిధిలోని వివిధ శాఖల అధికారులు శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఈఓపీఆర్డీ కె.వెంకటేశ్వర రావు, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ వి.శ్రీనివాస రావు, తాడేపల్లి గ్రేడ్5 ఈఓ టి.రాజశేఖర్, మండల పరిషత్ సబ్ ఆర్డినేటర్ జి.రమేష్ బాధ్యతలు స్వీకరించారు.

క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్
CAPITAL INDIA Home Loan
CIN NO. U65990DL2017PLC322041
రిజిస్టర్డు చిరునామా: 701, 7వ అంతస్తు, అగ్గర్వాల్ కార్పొరేట్ టవర్, ప్లాట్ నం.23, డిస్ట్రిక్ట్ సెంటర్, రాజేంద్ర ప్లేస్, న్యూఢిల్లీ-110 001.

స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు) ((అనుబంధం-4) రూల్ 8(1))

ఏదైతే, క్రింది సంతకందారు **క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్ (సిఐఎన్ నం. యు65990డిఎల్2017పిఎల్‌సి322041)** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002 ("యాక్ట్") క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది **15.07.2024** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణ ఖాతాలు నం. **హెచ్ఎల్ఎన్‌హెచ్ఎఫ్ఎల్‌విజెడబ్ల్యు0017735** లో రుణగ్రహీతలు **రవ్వ చంద్ర కళ భర్త రవ్వ మధుసూధన రావు, మరియు రవ్వ మధుసూధన రావు తండ్రి వెంకట రమనయ్య రావు** లను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా **16.07.2024** నుండి వర్తించునట్లు దానిపై రుణ ఒప్పంద నియమాలలో తదుపరి వడ్డీ& చార్జీలతోసహా **15.07.2024** నాటికిగల డిమాండ్ నోటీసులో పేర్కొన్న పూర్తి మొత్తాలు **రూ. 27,38,858/- (రూపాయలు ఇరువై ఏడు లక్షల ముప్పై ఎనిమిది వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని **03.10.2024న లాంఛనప్రాయంగా స్వాధీనంచుసుకున్నారు.**

ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, **ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ లిమిటెడ్ కు** పైన చెప్పినట్లుగా, తదుపరి వడ్డీ& చార్జీలతోసహా **15.07.2024** నాటికిగల డిమాండ్ నోటీసులో పేర్కొన్న పూర్తి మొత్తాలు **రూ. 27,38,858/- (రూపాయలు ఇరువై ఏడు లక్షల ముప్పై ఎనిమిది వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది మాత్రమే)లను చెల్లించుటకులోబడి ఉంటుంది.**

సెక్యూర్డ్ అసెట్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తి వివరణ

అవుటపల్ల గ్రామం, పెద్ద అవుటపల్లి గ్రామ పంచాయతి, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా-521286 వద్దగల అన్ని ఫర్నీచర్, ఫిక్షర్స్, ఫిటింగ్స్ మరియు దానిపై అటాచ్డ్ థింగ్స్ మరియు కబ్జాలోని ఉమ్మడి ఏరియాలు, సదుపాయలు, వసతులు, డెవలప్‌మెంట్ (వర్తించబడు) హక్కులు మొ॥ మరియు వినియోగించు అపరిమిత హక్కులుతోపాటు శ్రీమతి రవ్వ చంద్రకళ పేరున అమ్మకపు నిర్వహణ ఒప్పందం- శ్రీదుబ్బకూటి రామ కృష్ణ రావుకు చెందిన అన్ని ఈజిమెంట్ హక్కులతో 800చ.ల ప్లింత్ ఏరియా, 100చ.అ.ల ఉమ్మడి ఏరియా, 120చ.అ. కార్ పార్కింగ్ ఏరియాతోపాటు 303 1/2చ.గ.లకుగాను 43-35చ.గ.ల విడదీయలేని భాగంతోగల ఆర్.ఎస్.నం.137/2, వార్డు నం.2, డోర్ నం.2-151 దగ్గర గల, 2వ అంతస్తులోని ఎస్ఎఫ్-1 ఫ్లాట్ వద్ద ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు:** తూర్పు: అవుటుపల్లి శ్రీ దుర్గ వాణి కొంత విస్తీర్ణం మరియు పద్మనాభుని శివకోటి సత్యనారాయణ కొంత విస్తీర్ణపు ఆస్తి, పడమర: 3 గజాల వెడల్పు ఉమ్మడి బాట, ఉత్తరం: కొమ్మన వేంకటేశ్వర రావు గోడ ఆస్తి, దక్షిణం: పంచాయతి బాజారు.

తేది: **03.10.2024**
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి,
క్యాపిటల్ ఇండియా హోమ్ లోన్స్ ఇండియా

ఐడి కార్డ్ పోయినది
బెజవాడ శ్రీనివాసరావు S/o. బి.లక్ష్మణరావు అను నేను ది. 4-10-2024 న రామసుందిరం, డిటిడిసి కొరియర్ ఆఫీస్ నుండి HDFC బ్యాంక్‌కు సంబంధించిన కె. రాకేష్ ఐడి కార్డ్ నెం. 240701097200683 ఉన్న కవర్ POD No. H79632033 నక్కలరోడ్డు, సాయిమెస్ నుండి కోర్టు రోడ్ మార్గంలో వెలుచుండగా పోయినది. దొరికిన వారు వెంటనే సంప్రదించండి.
9032279719

దుర్గమ్మకు వెండి కవచం అందించిన పోతన ప్రసాద్ దంపతులు

విశాలాంధ్ర-కోడూరు : దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా కోడూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి కోడూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు పోతన ప్రసాద్ దంపతులు, వారి కుమారులు, కోడళ్లు సూర్యతేజ, చరణ్ తేజ దంపతులు లక్ష రూపాయల విలువ చేసే వెండి కవచాన్ని శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలు పోతన ప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బడే ఉమ, కోట రాంబాబు, బడే రామ్మోహనరావు, కోట వెంకటేశ్వరరావు, కోట సుబ్బారావు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, పూతబోయిన గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండువగా శ్రీనగరాల మహాలక్ష్మీ అమ్మవార్ల దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): చిట్టినగర్ లో వేంచేసివున్న శ్రీ నగరాల మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానంలో దసరా రెండోవరోజు అమ్మవారు శ్రీ బాలాత్రిపుర సుందరిదేవి అలంకారంలో దర్శనమివ్వడం జరిగింది. ఈ రోజు ముఖ్యఅతిథిలుగా కొపురావురి రోహిన్ సీఏ, డిప్యూటీ డైరెక్టర్, సెంట్రల్ మినిస్టర్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ జీఏం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాలసంఘం మాజీ అధ్యక్షులు బాయన వెంకటరావు గారు కుటుంబ సమేతంగా విచ్చేసారు. వారికి ఆలయ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు (పీసీ, గౌరవఅధ్యక్షులు బెవర సూర్యనారాయణ, కార్యవర్గసభ్యులు మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, పోతిన ధర్మారావు, కామందుల నరసింహారావు, పిళ్ళా విజయ్ కుమార్, గూడేల రామ కృష్ణ, పణుకు రామా, తమ్మిన సూర్యకుమారి వీరిపూరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఎజెండా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నందిగామ: ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందని ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సౌమ్య శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. మునగ చర్ల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల క్రింద రూ. 20 లక్షల రూపాయల సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు.

ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలో గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ సభ్యులు బొప్పన శ్రీ వెంకటేశ్వరరావు, పెన్నేరు ప్రభాకరరావు ఆర్థిక వితరణతో మరియు పశుసంవర్ధక శాఖ, గుడివాడ డివిజన్ పశు వైద్యుల సహకారంతో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు.

ప్రతిపాదనలు పట్టాలు ఎక్కేనా

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీ నగర్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి రైల్వే నూతన ప్రాజెక్టులు, రైల్వే స్టేషన్ల అభివృద్ధి కొత్త రైల్వే లైన్ల సంబంధించి విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో ఉన్న పార్లమెంట్,రాజ్యసభ సభ్యులతో శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశం విజయవాడ లోని సత్యనారాయణ పురంలో ఉన్న ఈ.టీ.టీ.సి లో జరిగింది. ఈ సమావేశానికి టిడిపి, బిజెపి, జనసేన, వైసిపి పార్లమెంట్,రాజ్యసభ సభ్యులను ఆహ్వానించగా 17 మంది పార్లమెంటు,రాజ్యసభ సభ్యులు పాల్గొన్నారు. ప్రతి ఏడాది రైల్వే సంబంధించిన సమావేశం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అయితే గత రెండు సంవత్సరాలు నుండి ఈ సమావేశం జరగలేదు. అప్పట్లో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉంది ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కేంద్రంలో మోడీ ప్రభుత్వంలో అధికారం పంచుకుంటూ ఉండటంతో రైల్వే ప్రాజెక్టులు,నూతన రైళ్లు,నూతన మార్గాలు రాబోయే కాలానికి అనుగుణంగా ప్రతిపాదనలు పార్లమెంటు సభ్యులు రైల్వే జీఎం దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి పార్లమెంటు సభ్యుడు ఆ నియోజకవర్గాల్లో పలు ప్రతిపాదనలు జీఎం దృష్టికి తీసుకువచ్చారు. అయితే ఈ ప్రతిపాదనలు జీఎం రైల్వే బోర్డు దృష్టికి తీసుకువెళ్లడం ఆనవాయితీ పార్లమెంటు సభ్యుల నుండి అనేక ప్రతిపాదనలు వచ్చిన అందులో 10 శాతం అమలు అయినా రాష్ట్రంలో రైల్వే పరంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది ప్రధానంగా కోస్టల్ ఏరియాలో రైల్వే నూతన రైలు మార్గాలను నిర్మించాలని ఆ ప్రాంత ఎంపీలు ఎంతో కాలంగా కోరుతున్నారు నరసాపురం కోటిపల్లి 2012లోనే ఆమోదం పొందినా ఇంతవరకు దానిని పూర్తి చేయలేకపోయారు.అలాగే అమరావతి రాజధానికి నూతన రైలు మార్గం కోసం ఎర్రుపాలెం- అమరావతి-నంబూరు సంబంధించి డిపిఆర్ట పూర్తయింది. ఇవి కాకుండా నడకుడి-శ్రీకాళహస్తి, నెల్లూరు బెంగళూరు వంటి ప్రాంతాలకు ప్రతిపాదనలు పార్లమెంటు సభ్యులు సూచించారు. ఇవి రైల్వే బోర్డు ఆమోదం తెలుపుతుందా లేక గతంలో వలె పార్లమెంటు సభ్యులు ఇచ్చిన విన్నపాలు బుట్ట దాఖలు అవుతాయో వేచి చూడాలి.

ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేయాలి

సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కోనేరు సెంటరులో శుక్రవారం సిపిఎం పార్టీ మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఇసుక విషయంలో అవినీతిని అరికట్టి అందరికి అందుబాటులోకి తేవాలని సీపీఎం పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి వై. నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంతో 30 లక్షల భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు ఇసుక కొరత వలన జీవనం అస్తవ్యస్త మైందని, పనులు లేక అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టి భవన కార్మికులకు ఎన్నికల వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిల్డింగ్ కార్మికుల జీవితాలకు గ్యారెంటీ అయిన సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించి కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్. రాజేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం. పోలినాయుడు, పార్టీ సీనియర్ నాయకులు కొడాలి శర్మ, పి. నాగయ్య, ఇసుక ముఠా కార్మికులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాదర్బార్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రజల నుంచి ప్రజావినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ ప్రజా వేదికలో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో మంచి ప్రభుత్వం ఏర్పడిందని ప్రజలందరూ చైతన్యవంతులై ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా వేదికలో ఇళ్ల స్థలాలు,పెన్షన్లు, ఇటీవల కురిసిన వర్షాలకు ఇల్లు కొట్టకపోయినటువంటి వారు, గత ప్రభుత్వంలో ఇంటి బిల్లులు రెండు బిల్లులు పడి మిగతావి పెండింగు ఉన్నవారు, కరెంటు సమస్యలు, వాటర్ సమస్యలు, డ్రైనేజీలు, డొంక రోడ్లు, రెవిన్యూ సమస్యలు పై ప్రజల నుండి అధికంగా 111 వినతులు వచ్చాయన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.తమ దృష్టికి వచ్చిన ప్రతి అర్జీని పి జి ఆర్ సి ద్వారా 30 రోజుల లోపు పరిష్కారం చడం జరుగుతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. విజయకుమారి అధ్యక్షతన శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కె యూ ఉపకులపతి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుంటేనే వారి భవిష్యత్ అద్భుతంగా ఉంటుందని, చదువు కునే వయస్సులో వ్యసనాలకు బానిస అయితే భవిష్యత్తు అంధకారం అవుతుందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకుల పతి ఆర్. శ్రీనివాసరావు పేర్కొన్నారు. కెయూ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ముగింపు కార్యక్రమం లో ఆయన ముఖ్య అతి థిగా పాల్గొని ప్రసంగం చారు. ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం విద్యారులకు ఇటు వంటి శిక్షణ తరగ తులు ఉపయుక్త మవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాకినాడ జెఎన్టీయులో సూపర్50, సూపర్ 30 బ్యాచ్‌లు ఎంపిక చేసి శిక్షణ తరగ తులు నిర్వహిస్తారని, వారు రూ.50 లక్షలు, 30 లక్షల ప్యాకేజీ ఉద్యోగాలను ఖచ్చితంగా సాధిస్తారని చెప్పారు. కార్యక్రమంలో డీన్ సుందరకృష్ణ, శిక్షణ తరగతుల ట్రైనర్ దుర్గాప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రీకో రోమన్ అండర్ - 19 బాలుర చాంపియన్ నెల్లూరు

-82 కేజీల విభాగంలో కృష్ణా రెజ్లర్ రిహాన్‌కు బంగారు పతకం

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో స్థానిక అశోక్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న 68వ స్కూల్ గేమ్స్ అంతర్ జిల్లాల రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో అండర్ - 19 బాలుర గ్రీకో రోమన్ చాంపియన్‌షిప్‌ను ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లా కైవసం చేసుకుంది. మొత్తం 10 కేటగిరిలలో నెల్లూరు జిల్లా జట్టు ఆరు బంగారు పతకాలు, మూడు రజత పతకాలను సాధించి తనకు ఎదురేలేదని నిరూపించుకుంది. కాగా అండర్ - 17 బాలుర విభాగంలో విశాఖపట్నం రెజలర్స్ సత్తా చాటారు. పలు రకాల వెయిట్ కేటగిరిలలో ఆ జిల్లాకు చెందిన క్రీడాకారులు బంగారు పతకాలను సాధించారు. అలాగే ఆతిథ్య ఎన్‌టీఆర్ జిల్లాకు చెందిన ఎస్‌కె రిహాన్ కృష్ణాజిల్లాకు ప్రాతినిథ్యం వహించి 82 కేజీల విభాగంలో బంగారు పతకాన్ని సాధించాడు. అలాగే 130 కేజీల విభాగంలో కృష్ణాజిల్లాకు చెందిన జీ చరణ్ తేజ కాంస్య పతకం సాధించాడు. మూడు రోజులపాటు జరగనున్న ఈ టోర్నమెంట్‌లో రెండో రోజైన శుక్రవారం పోటీలు హోరా హోరీగా సాగాయి. అండర్ -17, 19 బాలుర గ్రీకో రోమన్ పోటీలు ముగియగా, మిగిలిన అండర్ 14, 19 ఫ్రీస్టైల్ విభాగంలో బాలుర, బాలికల పోటీలు సెమీ ఫైనల్, ఫైనల్స్‌కు చేరాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ యూనిట్ సహకారంతో ఎన్‌టీఆర్ జిల్లా యూనిట్ ఈ పోటీలను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని13 ఉమ్మడి జిల్లాల నుంచి సుమారు 700 మంది క్రీడాకారులు పోటీలలో పాల్గొంటున్నారు. క్రీడాకారులు,కోచ్‌లు, మేనేజర్లు, న్యాయ నిర్ణేతలు, సాంకేతిక నిపుణులకు నున్న జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పించారు. కాగా, ఈ పోటీలు శనివారంతో ముగియనున్నట్లు కార్యదర్శులు విజయవర్మ, శ్రీలత తెలిపారు.

ఈవీ9, కార్నివాల్ లిమోసిన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిన కియా మోటార్స్

విశాలాంధ్ర-విజయవాడ: ప్రముఖ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా భారతీయ ఆటోమొబైల్ రంగం తీరు తెన్నులను తన 2.0 నూతన విధానంతో ముందుకు వస్తున్నట్టు కియా ఇండియా గ్యాంగులీ చెప్పారు. వాహనంలో డిజైన్, సాంకేతికతను పెంపొందించడంపై కియా 2.0 దృష్టి కేంద్రీకరించిందన్నారు. ఇది భారతీయ ఆటోమొబైల్ పరిశ్రమలో మార్పునకు మార్గదర్శకంగా ఉంటుంద న్నారు. దీనికోసం కియా సంస్థ ఈవీ9, కార్నివాల్ లిమోసిన్‌లను ప్రారంభించిం దన్నారు. కియా టూ పాయింట్ ఓ అనేది కియా నవీకరించ బడిన కనెక్టెడ్ కార్ ప్లాట్‌ఫామ్ అని, ఇది అనేక కొత్త వినూత్నతలకు తలుపులు తెరిచిందన్నారు. ఈవీ9, కార్నివాల్ లిమోసిన్‌లను వరుసగా తదుపరి స్థాయి కియా కనెక్ట్ 2.0తో భారతదేశ చలనశీలతను అనుభ వించడాన్ని విప్లవాత్మ కంగా మార్చడాన్ని 2.0 ట్రాన్స్ ఫార్మేషన్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈవీ9 అండ్ కార్నివాల్ లిమోసిన్‌లలో పునర్నిర్వ చించబడిన భవిష్యత్ సౌందర్యం, విలాసం సమతుల్య తతో బోల్డ్ ప్రోగ్రెసివ్ డిజైన్‌ను కియా డిజైన్ 2.0ప్రదర్శిస్తుందన్నారు. ఈవీ9 కార్ని వాల్ లిమోసిన్‌లో 20 బలమైన భద్రతా ఫీచర్లతో యాక్టివ్ పాసివ్ భద్రతను కియా మెరుగుపరుస్తుందన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.3 లక్షలు అందజేత

విశాలాంధ్ర-వినుకొండ: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఉమ్మడి గుంటూరు జిల్లా (డీఎల్‌డీపీ) చైర్మన్ లగడపాటి వెంకట్రావు శుక్రవారం అమరావతి వెలగపూడి సచివాలయంలో కలుసుకున్నారు. మూడు లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముండ్రు సుబ్బారావు, నాగేశ్వరరావు, బచ్చు అంజిరెడ్డి, సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాస్, ఎం.సురేష్, సోమేపల్లి బ్రహ్మయ్య, వీరగంధం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న వినుకొండ నియోజకవర్గ ఐదు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు లగడపాటి వెంకటరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక 13వ రాష్ట్ర మహాసభ

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక 13వ రాష్ట్ర మహాసభ ఆహ్వాన కమిటీ ఏర్పాటు చేయటం జరిగింది. విజయవాడ కౌతావారి కళావేదిక జరిగిన ఆహ్వాన కమిటీ సమావేశా నికి ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షు వహించి నవ్యాంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి మూడు ముఖ్య విజ్ఞప్తులు, ఏపీ రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రితో చర్చించుట, ఈ మూడు విజ్ఞప్తులపై ప్రజల్లోకి ప్రచార కార్యక్రమాలు తీసుకువెళ్లా లని నవ్యాంధ్ర పదేళ్ళ (2014-2024), ఆధునిక తెలుగుజాతి ప్రస్తావన 1913 ప్రధాన ఆంధ్ర మహాసభ బాపట్ల నుండి నేటి వరకు, ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక మూడు దశాబ్దాలు ప్రస్థానం భావితరాలకు గంటసాల సాంస్కృతిక చైతన్య ఉద్యమం నేటి సమాజంలో ఆవశ్యకత ఉందని కోట వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.

రూ.42లక్షలతో సీసీ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ రూరల్ మండలం దొండపాడులో రూ.42 లక్షల నిధులతో 11 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శంకుస్థాపనలు చేశారు. శుక్రవారం గుడివాడ రూరల్ మండలం దొండపాడు గ్రామంలో ఎమ్మెల్యే రాము ఎన్ఆర్ఐజిఎస్ నిధులు రూ.42.75 లక్షలతో గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 11 సిసి రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొండపాడు గ్రామ ప్రధాన రహదారి అభివృద్ధికి 40 లక్షల నిధులు కూడ మంజూరైనట్లు తెలిపారు. తొలుత దొండపాడులో ప్రజావేదిక ద్వార ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి.ఓ విష్ణుప్రసాద్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, టిడిపి నాయకులు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితులకు దుప్పట్లు, దోమతెరలు పంపిణీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : వరద బాధితులకు మెడికల్ అండ్ హెల్త్ సూపర్‌వైజర్ మరియు ఐసిఈఏ తిరువూరు సంస్థ ప్రతినిధి కమ్మిలి తారక రామారావు ఆర్థిక సహకారంతో దుప్పట్లు , దోమతెరలు పంపిణీ చేశారు. మండల పరిధిలోని పులిగడ్డ పంచాయితీ ఏరియాలోని వరద బాధితులకు శుక్రవారం వసుమట్ల, రేగుల్లంక, పల్లిపాలెం ప్రాంతాల్లోని వరద బాధితులకు శుక్రవారం సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి అనిత, మెడికల్ సిబ్బంది మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాన్య భక్తులకు త్వరితగతిన అమ్మవారి దర్శనం కల్పిస్తున్నాం

- ఏర్పాట్లపై నిరంతరం పర్యవేక్షణ
- లోటుపాట్లను సవరించి
- సంతృప్తికరమైన దర్శనం
- కలెక్టర్ డా।। జి. సృజన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర పండుగ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో వివిధ శాఖల మధ్య కొన్ని సందర్భాలలో సమన్వయం లోపించడం వల్ల తలెత్తిన లోటుపాట్లను గుర్తించి, చక్కదిద్దామన్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన అన్నారు. నవరాత్రి ఉత్సవాలలో రెండో రోజైన శుక్రవారం ఘాట్ రోడ్డులోని క్యూలైన్లను సమగ్రంగా పరిశీలించి, క్యూలైన్‌లో ఉన్న వారికి అవసరమైన సాయం అందించేందుకు ఏర్పాటు చేసిన వ్యవస్థలను పరిశీలించారు. సాధారణ భక్తులకు మంచినీరు, పసిపిల్లలకు అందజేయాల్సిన వేడి పాలు కూడా సక్రమంగా అందుతున్నాయా అని భక్తులను ప్రశ్నించారు. కొన్ని సందర్భాలలో కొంతమంది భక్తులు దర్శనంలో ఆలస్యం జరుగుతోందని తెలిపారు. వారి సమస్యలు విని, అధికారులతో దర్శనం ఆలస్యం అయ్యేందుకు గల కారణాలను తెలుసుకున్నారు. సాధారణ రోజుల కంటే శుక్రవారం రోజున భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని, కొన్ని సందర్భాలలో భక్తులు సహనంతో వ్యవహరించి ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతృప్తికరమైన దర్శన అనుభవాన్ని అందించేలా జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వృద్ధులు, వికలాంగుల కోసం వారికి కేటాయించిన సమయంలోనే దర్శనానికి రావాలని సూచించారు. 300 రూపాయలు, 500 రూపాయల టికెట్లు కొనుగోలు చేసిన భక్తులతో కలెక్టర్ మాట్లాడారు. చాలామంది భక్తులు లైన్ వేగంగానే కదులుతోందని తెలిపారు. శని, ఆది వారాలలో పెరగనున్న భక్తుల రద్దీకి అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి భక్తుడికి సంతృప్తికర దర్శన భాగ్యం కల్పించడమే అంతిమ లక్ష్యంగా అధికారులకు కృషి చేస్తున్నాన్నారు. లడ్డు విక్రయ కేంద్రాలని డాక్టర్ సృజన పరిశీలించారు. ఏర్పాట్ల పర్యవేక్షణ అనేది నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. షిఫ్టుల వారీగా ఉద్యోగులు భక్తుల సౌకర్యాలపై సమీక్షిస్తూ సత్వరదర్శనం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనలో ఎక్కడా రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ జగన్మాతను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు సాంప్రదాయబద్ధ స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనం, అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని బహుకరించారు.

శాప్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనిమిని రవి నాయుడు

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ గా నియమితులైన అనిమిని రవినాయుడు విజయవాడలోని శాప్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు మాట్లాడుతూ తనకు ఇలాంటి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, మంత్రివర్యులు నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. శాప్ చైర్మన్ గా రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే పర్యటించి , శాప్ ఆధ్వర్యంలో ఉన్న ఆటస్థలాలు, ఇతర స్థలాలు అన్నింటినీ పరిశీలిస్తానన్నారు. గ్రామాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటానన్నారు.గత పాలనలో క్రీడారంగంలో అనేక దోపిడీలకు పాల్పడ్డారనీ, అన్నిటినీ వెలికితీసి ప్రజల ముందు నిలబెడతానన్నారు. క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించేందుకు ప్రతిభగల క్రీడా శిక్షకులను నియమించేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. శాప్ మొత్తాన్ని ప్రక్షాళన చేసి, శాప్ లో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా చేస్తానన్నారు.శాప్ చైర్మన్ పదవి నాకు ఒక్కడికే గౌరవం కాదనీ, టీఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత విభాగాలకు దక్కిన గౌరవంగా భావిస్తానన్నారు. రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికి మంచి అవకాశాలు కల్పిస్తుంది అన్నదానికి శాప్ చైర్మన్ రవి నాయుడు నిదర్శనమన్నారు. యువగలం పాదయాత్రలో కీలకపాత్ర పోషించిన రవి, యువగలం టీం సభ్యులకు అభినందనలు తెలియజేశారు. రవి నాయుడు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆశిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అండ్ మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే మక్కా ఆనందబాబు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, మాజీ మంత్రి పేదల సుజాత, సీడాప్ చైర్మన్ జి దీపక్ రెడ్డి శాప్ శుభాకాంక్షలు తెలియజేశారు. టిఎన్ఎస్ఎఫ్ నాయకులు, శాప్ అధికారులు, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువగళం టీమ్ సభ్యులు, అభిమానులు, వివిధ క్రీడలకు చెందిన అసోసియేషన్ సభ్యులు, యూనియన్ నాయకులు పలువురు కలిసి శాలువాలు కప్పి, పూల బొకేలు, జ్ఞాపికలు అందించి అభినందించారు.

రాజధాని అమరావతికి రైల్వే ప్రాజెక్టుకు అమోదం

- త్వరలో పనులు చేపడతాం-మరికొన్నింటికి డిపిఆర్ -రైల్వే జీఎం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాజధాని అమరావతి కోసం ఎర్రుపాలెం - అమరావతి - నంబూరు వరకు నూతన రైల్వే లైన్ సర్వే పూర్తి అయ్యిందని దీనిని. రైల్వే బోర్డు ఆమోదం తెలిపి, నిధులు కేటాయించగానే పనులు ప్రారంభిస్తాం అని దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ స్పష్టం చేశారు. రాష్టానికి సంబంధించిన రైల్వే ప్రాజెక్టులు,ఇతర అంశాలపై విజయవాడ డివిజన్ పరిధిలో ఉన్న పార్లమెంట్, రాజ్యసభ సభ్యులతో శుక్రవారం సత్యనారాయణపురంలో ఉన్న ఎలక్ట్రికల్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్(ఈటీటీసి)లో రైల్వే జీఎం ఇతర అధికారులతో కలసి సమావేశం నిర్వహించారు. సమావేశం ముగిసిన తరువాత జీఎం మీడియాతో మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో అన్ని విభాగాల్లో దక్షిణ మధ్య రైల్వే అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిందన్నారు. ప్రస్తుతం రూ.21 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రగతిలో ఉన్నాయన్నారు. ఏపీకి సంబంధించి 73 రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నాం. తిరుపతి, నెల్లూరు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నాం. విజయవాడ రైల్వే స్టేషన్‌ను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేస్తున్నాం అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 257 ఆరయూబీలను తొలగించాం. రైళ్లు ఒకదానితో మరొకటి ఢీ కొట్టకుండా ఏపీలో నిర్ణీత కిలోమీటర్ల మేర కవచ్ అమలు చేస్తున్నాం. గతేడాది 35 రైళ్లు ప్రవేశపెట్టగా, వాటిలో 6 వందేభారత్ రైళ్లున్నాయి. 2024-25 రైల్వే బడ్జెట్లో రాష్టానికి రూ.9,151 కోట్లు మంజూరయ్యాయి. ఎంపీలతో సానుకూల వాతావరణంలో సమావేశం జరిగింది. ప్రధానంగా అమరావతి మీదుగా ఎర్రుపాలెం-నంబూరు మధ్య 56 కిలోమీటర్ల పొడవున రూ.2300 కోట్ల అంచనా వ్యయంతో కొత్త రైలు మార్గానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) మంజూరు కోసం రైల్వే బోర్డుకు సమర్పించామని అమోదం తెలపగానే పనులు చేపడతామన్నారు. ప్రయాణీకుల సౌకర్యాల పెంపుదలకు దక్షిణ మధ్య రైల్వే లోని 33 స్టేషన్లలో 88 కొత్త లిఫ్టులు, 19 స్టేషన్లలో 69 ఎస్కలేటర్లు మరియు ని 178 రైల్వే స్టేషన్లలో 218 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు (ఎఫ్.ఓ.బి.) నిర్మించబడ్డాయని తెలిపారు.మచిలీపట్నం - బాపట్ల - రేపల్లె రైల్వే లైన్ కోసం ఎంపీలు ప్రతిపాదనలు ఇచ్చారు. విజయవాడ ప్రధాన స్టేషన్‌కు అనుబంధంగా శాటిలైట్ స్టేషన్లను అభివృద్ధి చేస్తాం. వాటిలో ప్రధానంగా గుణదల, రాయనపాడు స్టేషన్లను శాటిలైట్ స్టేషన్లుగా అభి వృద్ధి చేస్తున్నాం అని తెలిపారు.ఈ సమావేశంలో విజయవాడ డివిజన్ డిఆర్ఎం డివిజనల్ నరేంద్ర ఎ. పాటిల్, గుంటూరు, గుంతకల్, హైదరాబాద్ డివిజన్ల డిఆర్ఎంలు ఎం. రామకృష్ణ, ఇతర రైల్వే అధికారులతో పాటు కేంద్ర సహాయ మంత్రులు డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని, భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, అయోధ్య రామి రెడ్డి , పార్లమెంట్ సభ్యులు జిఎం హరీష్ బాలయోగి, పుట్టా మహేష్ కుమార్, కేశినేని శివనాథ్, కృష్ణ ప్రసాద్ తెన్నేటి,మాగుంట శ్రీనివాసులురెడ్డి, బస్తిపతి నాగరాజు,పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, లావు శ్రీ కృష్ణ దేవరాయలు, దగ్గుమల్ల ప్రసాదం రావు పాల్గొన్నారు.